
వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
గురువారం 23, జనవరి 2025 | 16 పేజీలు

## విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా చదవాలి



16లో.. శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి

# వరంగల్ నగరంలో భూకబ్జాల గ్యాంగ్




- సర్వేల పేరుతో ప్లాట్ల గుర్తింపు
- ఖాళీ ప్లాట్లపై కబ్జాదారుల నజర్

వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త : కూతురు వివాహానికో లేక రిటైర్మెంట్ తర్వాత ఇల్లు కట్టుకోవడానికో రూపాయి రూపాయి పోగేసి వరంగల్ నగరం చుట్టుపక్కల గల ప్రాంతాల్లో ప్రధానంగా హన్మకొండ న్యూశాయం పేట, గోపాలపూర్, చింతగట్టు, యాదవ నగర్ తదితర ప్రాంతాల్లో ప్లాటు కొన్న యజమానులకు షాక్ తగిలే వార్త నగరం చుట్టుపక్కల ఎక్కడైనా ఖాళీ ప్లాట్లు కనబడితే ఇకనుండి ఖతమే కొందరు భూకబ్జాదారులు చాలా తెలివిగా ఆలోచించి పక్కా ప్రణాళికతో భారీ స్కెచ్ వేశారు..



2 లో..

## నోరు పారేసుకున్న బీఆర్ఎస్‌కు చెందిన ఓ ఎమ్మెల్సీ



- పార్టీ శ్రేణుల్లోనే అంతర్మథనం
- మహబూబాబాద్ జిల్లాలో రాజకీయ కలవరం
- అదును కోసం కాపుకాస్తున్న కాంగ్రెస్ శ్రేణులు
- కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ బురద జల్లే రాజకీయం మానుకోవాలంటూ గరం
- ఎమ్మెల్సీ అత్సుత్సాహంతో మానుకోటలో చెలరేగుతున్న రాజకీయ రణం

మహబూబాబాద్, జనవరి22,ప్రభాతవార్త : బాధ్యత గల ప్రజాప్రతినిధిగా ఉండి నోరు పారేసుకుని ప్రజల ముందు అబాసుపాలైన సంఘటన బుధవారం మహబూబాబాద్‌లో చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే సంక్షేమ పథకాలపై ఎండగట్టేందుకు సాక్షాత్తు బీఆర్ఎస్ పార్టీకు చెందిన ఒక ఎమ్మెల్సీ జనవరి 26వ తారీఖు రాక ముందే అదేదో దాటిపోయినట్లు పెడబొబ్బలు పెడుతూ నోరుపారేసుకున్న వైఖరిపై అటు బీఆర్ఎస్ శ్రేణులే అవాక్కయారు. సమాచారం అందుకున్న కాంగ్రెస్ శ్రేణులు ఇచ్చిన గడువు దాటకముందే దాటిపోయినట్లు అత్యుత్సాహం చూపుతూ తన క్యాంపు కార్యాలయంలో నోరు పారేసుకున్న ఎమ్మెల్సీ పట్ల జిల్లా వ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## జిల్లాలో రసాభసగా గ్రామసభలు



16లో..

**వడ్లకొండలో ఇరుపార్టీల నాయకుల మధ్య ఘర్షణ.. గ్రామంలో ఉద్రిక్తత**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జనగామ జిల్లాలోని పలు మండలాలు, గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల దరఖాస్తులకోసం బుధవారం ఏర్పాటుచేసిన గ్రామసభలు ఇరుపార్టీల నాయకుల మధ్య ఘర్షణతోపాటు వాగ్వాదాలతో నెలకొన్నాయి. ఈసందర్భంగా జనగామ జిల్లాలోని జనగామ మండలం వడ్లకొండ గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో బీఆర్ఎస్ -కాంగ్రెస్‌పార్టీ నేతల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది.

## పట్టపగలు నడిరోడ్డుపై ఆటో డ్రైవర్ హత్య



16లో..

**వివాహేతర సంబంధమే ప్రాణం తీసింది**

**నిందితుడు కూడా ఆటో డ్రైవరే**

వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త: ఒకే మహిళతో ఇద్దరు ఆటో డ్రైవర్లు కొనసాగించిన అక్రమ సంబంధమే నిండు ప్రాణాన్ని బలికుంది. బుధవారం పట్ట పగలే హనుమకొండలో అత్యధిక రద్దీగా ఉండే అదాలత్ సమీపంలోని డీమార్ట్ ఎదురుగా అందరూ చూస్తుండగానే జరిగిన హత్య హన్మకొండ నగరంలో కలకలం రేపింది. హనుమకొండ జిల్లా కేంద్రంలో ఓ ఆటో డ్రైవర్ దారుణ హత్యకు గురయ్యారు. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. హనుమకొండ జిల్లా మడికొండకి చెందిన మాచర్ల రాజ్ కుమార్, ఏనుగు వెంకటేశ్వర్లు ఇద్దరు ఆటో డ్రైవర్లు. వీరిద్దరికి ఒకే మహిళతో వివాహేతర సంబంధం వుంది.

# నోరు పారేసుకున్న బీఆర్ఎస్‌కు చెందిన ఓ ఎమ్మెల్సీ

**మొదటిపేజీ తరువాయి**

గత కొంతకాలంగా అత్సుత్యాహం ప్రదర్శిస్తూ పార్టీ స్టాండ్‌ను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్ళకుండా ఒంటెద్దుపోకడలకు పోతూ అసందర్భంగా ప్రభుత్వ వైఖరిపై నోరు పారేసుకుంటూ వివాదాస్పదంగా మారుతుండడంతో బీఆర్ఎస్ శ్రేణులే జీర్ణించుకోలేకపోతున్నారు. సదరు నేత వైఖరిని ఎండగట్టడానికి అధికార పార్టీ నేతలు, కార్యకర్తలు సమయం కోసం కాపుకాసి తమదైన శైలీలో గుణపాఠం చెప్పాలని పథకం రచిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. నోరు పారేసుకున్న ఎమ్మెల్సీ వైఖరిపై జిల్లా వ్యాప్తంగా రాజకీయ వర్గాలలో కలకలం రేపుతోంది. భగ్గుమన్న కాంగ్రెస్ శ్రేణులు తమదైన శైలీలో ఘాటుగానే స్పందిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వచ్చేనాటికి ఖజానా ఖాళీగా ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుండడంతో బీఆర్ఎస్ ప్రభుత్వం తమ అక్కసును వెళ్ళగక్కించదనడానికి బుధవారం వారు మాట్లాడిన మాటలే నిదర్శనమని ప్రజలు చర్చించుకుంటున్నారు. గత పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్కరికి కూడా రేషన్‌కార్డు ఇచ్చిన దాఖలాలు లేవని, అలాంటి నాయకులకు నేడు కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు లేదని పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. గత పది సంవత్సరాలుగా గుర్తుకురాని ప్రజలు నేడు ఎలా గుర్తొస్తున్నారని ప్రజలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. బీఆర్ఎస్ హయాంలో సంక్షేమ పథకాలన్ని ఆ పార్టీ నాయకులకే మంజూరు చేశారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందజేస్తుండడంతో చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నేతలు తప్పుడు సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నెల 26న సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇళ్ళు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, నూతన రేషన్‌కార్డుల జారీ పథకాలను ప్రజలకు అందిస్తామని ప్రకటించడంతో రాష్ట్రంలో జరుగుతున్న ప్రజాపాలన గ్రామసభలు జరుగుతున్న సమయంలో ఎమ్మెల్సీ జనవరి 26రాక ముందే 26వ తేదీ అయిపోయిందని ఇంకా ఎప్పుడు ఇస్తారని చెప్పి వారి వంకర బుద్ధిని ప్రదర్శించారని కాంగ్రెస్ శ్రేణులు బాహటంగానే చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీకు ప్రజల్లో ఆదరణ చూసి ఎమ్మెల్సీకు కంటిమీద కునుకులేకుండా అత్యుత్సాహంతో ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ఇలాంటి వ్యాఖ్యలను మానుకోవాలని హితవు పిలికారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్ని నక్కజిత్తు వేశాలు వేసినా తెలంగాణ ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే పట్టం కడతారని జోష్యం చెప్పారు. నోటికి వచ్చింది మాట్లాడుదాం .. పార్టీపై, నాయకులపై బురద జల్లుదాం అని ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకోబమని హెచ్చరిస్తున్నారు.

దీంతో ఎమ్మెల్సీ చూపిన అత్సుత్సాహంతో స్థబ్ధతగా ఉన్న మానకోట మళ్ళీ రణరంగంగా మారే అవకాశాలు లేకపోలేదని, దీనిని బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం గమనించి తమ నాయకులకు ప్రజల్లో, పాత్రికేయుల సమావేశంలో ఏ విధంగా మాట్లాడాలో తర్ఫీదులు ఇవ్వాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# వరంగల్ నగరంలో భూకబ్జాల గ్యాంగ్

**.. సర్వేల పేరుతో పకడ్బందీ ప్లాన్..**

ఎలాగైనా ఖాళీ ప్లాట్లు ఆక్రమించుకోవాలనే కుటిల బుద్ధితో కొందరు కబ్జాదారులు పకడ్బందీ ప్లాన్ వేశారు. కొందరు ప్రైవేట్ సర్వేయర్లను వెంటబెట్టుకుని ఖాళీ ప్లాట్లను సర్వే చేస్తున్నట్లు నాటకం చేస్తున్నారు. వారు సర్వే చేసే సమయంలో ఎవరు వస్తున్నారు వారికి ఎలాంటి డాక్యుమెంట్లు ఉన్నాయి అనే విషయాలను పరిశీలిస్తున్నారు అదృష్టవశాత్తు వీరు ఖాళీ ప్లాట్లను కొలిచే సమయంలో భూ యజమానులు ఎవరూ రాకపోతే ఇక ఆ ప్లాట్ పని ఖతమే... ఎవరైనా ప్లాట్ యజమానులు ఎందుకోసం సర్వే చేస్తున్నరని అడిగితే మేము కుడా (కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ) వారమని కొందరు మేము మున్సిపల్ అధికారుల మని కొందరు చెబుతున్నట్లు సమాచారం గత వారం రోజులుగా ప్రధానంగా న్యూ శాయంపేట, రైల్వే ట్రాక్, జూలైవాడ ప్రాంతాల్లో సర్వే చేస్తున్నట్లు ప్రజలు చెప్తున్నారు.. ఇప్పటికైనా నగరంలో ప్లాట్ కలిగిన యజమానులు తరచూ తమ ప్లాట్లను పరిశీలించి జాగ్రత్త వహించాలని తమ ప్లాట్ల చుట్టుపక్కల సీసీ కెమెరాలు బిగించాలని కాలనీవాసులు కోరుకుంటున్నారు..

**.. పోలీసులు దృష్టి పెట్టాలని కాలనీవాసుల విజ్ఞప్తి**

సర్వేల పేరుతో భూ కబ్జాల గ్యాంగ్ ప్లాట్లపై కన్నేసిన నేపథ్యంలో నగరం చుట్టుపక్కల గల ఖాళీ ఆయా ప్రాంతాల పోలీసులు దృష్టి పెట్టాలని కాలనీవాసులు వేడుకుంటున్నారు.. ఖాళీ ప్లాట్లను సర్వే చేస్తున్న సమయంలో చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న వారు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీసు అధికారులు కోరుతున్నారు...

# క్రీడలతో విద్యార్థులకు శారీ దారుడ్యం, మనోవికాసం పెరుగుతుంది

**కలాం ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి.సర్వర్ అహమ్మద్ పెండ్యాల సలేంద్రం**



**ములుగు, జనవరి 22, ప్రభాతవార్త :**
క్రీడలు శారీరక దారుడ్యం తో పాటు మనోవికాసానికి దోహదపడతాయని కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి. సర్వర్ అహ్మద్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెండ్యాల సలేంద్రం అన్నారు. వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట పాఠశాలలో రిపబ్లిక్ డే సందర్భాన్నిగా నిర్వహించిన కబడ్డీ క్రీడా పోటీల్లో క్రీడాకారుల పరిచయ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మీదేవి పేట ఉన్నత పాఠశాలలో విద్యార్థుల అభివృద్ధికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, సీనియర్ ఉపాధ్యాయులు బండి సురేష్, సుధాకర్, శ్రీనివాస్, రామకృష్ణ, కృష్ణమూర్తి, పద్మ, స్వర్ణలత తో పాటు పాటు ఉపాధ్యాయ బృందం ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు. అలాగే విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను పెంపొందించడంతోపాటు పలు సామాజిక కార్యక్రమాల్లో వారిని ఉత్తమంగా తీర్చిదిద్దుతున్న ఫిజికల్ డైరెక్టర్ దీప్తి గారిని అలాగే అందుకు సహకరిస్తున్న స్కూల్ ప్రొటెక్షన్ కమిటీని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కొండ్ల కృష్ణమూర్తి, రామకృష్ణ, ఉపాధ్యాయురాలు పద్మ స్వర్ణలత, సోనాలిక శ్రీ, సబార్డినేట్ కొత్తపెల్లి ఆనందం, స్కావెంజర్ ప్రమీల, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర భారత్ జాగృత భారత్ సెమినార్ విజవంతం చేయాలి



**ములుగు, జనవరి 22, ప్రభాతవార్త :**
ఈ కార్యక్రమానికి జాగృతి రాష్ట్ర నాయకులు మాడ హరీష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ దగ్గర పోస్టర్ ఆవిష్కరించారు. ఈసంధర్భంగా మాట్లాడుతూ.. ఈ నెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవ సందర్భంగా, 1950 జనవరి 26 నుండి అమలులోకి తెచ్చుకుని నేటికీ 75వసంతాలు పూర్తి చేసుకున్న సమయంలో భారత రాజ్యాంగం యొక్క అమలు, ఎదుర్కొంటున్న సవాళ్లపై దేశ వ్యాప్తంగా చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క గారి ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీన హైదరాబాద్ భారత రాజ్యాంగం అమల్లో ఎదురవుతున్న సమస్యలు 16అంశాలపై సెమినార్ ఉంటుందని అన్నారు. జాగృతి నాయకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున ఈ సెమినార్ లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నాయకులు అంతటి రాము గౌడ్, నాజర్ ఖాన్, గునిగంటి హరీష్, భీకటి గణేష్, గన్నేర్ల సంధీప్, పాద్య చంటి, చిర్ర శివ, నవీన్, సందీప్, శివ, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో క్షేత్ర పర్యటన

**ప్రభాత వార్త ఏటూరు నాగరం:**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూర్ నాగారం అధ్యాపకులు బిఏ, బీకాం విద్యార్థులను యువ టూరిజం క్లబ్ మరియు సోషల్ సైన్సెస్ మరియు కామర్స్ డిపార్ట్మెంట్ల ఆధ్వర్యంలో బుధవారం క్షేత్ర పర్యటన లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం లో గల పురాతనమైన పాండవుల గుట్ట క్షేత్రాన్ని దర్శించడం జరిగింది. ఈ పాండవుల గుట్ట చాలా పురాతనమైందని అక్కడి గుట్టపై పాండవులు వనవాసం చేసినటువంటి సందర్భంలో వారు నివసించిన గుహలు, రాతి పెయింటింగ్స్ ( శిలాశ్రయ చిత్రాలు) ముంగిసగుట్ట, శిలాతోరణం, పాండవుల గుహలు, పోతిరాజు చెలిమే, వంటివే గాక ప్రాక్ యుగము నుండి చారిత్రక యుగం దాకా వేయబడిన రాతి చిత్రాలను ఎన్నింటినో విద్యార్థులు అధ్యాపకులు పరిశీలించి తెలుసుకోవడం జరిగింది. అక్కడి రమణీయమైన వృక్షాలు వివిధ ఆకారాల్లో ఉన్న కొండలు ప్రకృతి సౌందర్యాన్ని చూసి అధ్యాపకులు విద్యార్థులు ఎంతగానో ఆహ్లాద భరితమయ్యారు. ఈ క్షేత్ర పర్యటన తో విద్యార్థుల్లో వివిధ చారిత్రక విశేషాలపై ప్రత్యక్ష అనుభవాలు





అలాగే ఆర్థిక విషయాలపై కూడా విద్యార్థులు అవగాహన పొందామని విద్యార్థులు వారి అనుభవాలను తెలిపారు. ఈ క్షేత్ర పర్యటనలో కళాశాల ప్రిన్సిపల్ ద్పు. తీ. రేణుక, యువ టూరిజం క్లబ్ విళీళీ సమన్వయకర్త డిబీ. వెంకటయ్య, సంపత్( తెలుగు), రమేష్( పొలిటికల్ సైన్స్), భాస్కర్( ఆర్థిక శాస్త్రము ), మున్ని ( కంప్యూటర్స్), శేఖర్( కామర్స్) మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# షెడ్యూల్ చట్టాలకు విరుద్ధంగా గ్రామసభలు...

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం)**

ప్రభుత్వం పలు అభివృద్ధి పథకాల పేరుతో షెడ్యూల్ చట్టాలను తూట్లు పొడుస్తోందని ఏ ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి సున్నం సతీష్ ఆరోపించారు. బుధవారం పాత్రపురం గ్రామపంచాయతి లో ఇందిరమ్మ గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభ "రైతు వేదిక" దగ్గర గ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ గ్రామ సభలో ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డు, రైతు భరోసా లబ్ధిదారుల అర్హులు /అనర్హులు జాబితాను ప్రకటించినారన్నారు. పీసా చట్టం, 1/70 చట్టాలను తుంగలో తొక్కి సాధారణ గ్రామసభలు ఎలా నిర్వహిస్తారని సతీష్ ప్రశ్నించారు. షెడ్యూల్ ప్రాంతంలో పీసా గ్రామ సభ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాల్సి ఉంది. కానీ దానికి విరుద్ధంగా జరుగుతోందని అధికారుల పై మండిపడ్డారు. అనర్హులు జాబితా అంటూ పేర్లు చదివి తూతూ మంత్రంగా గ్రామ సభను ముగించడం జరిగింది అన్నారు . కానీ అసలైన లబ్ధిదారులను ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ ఫైనలేజ్ చేస్తారని చెప్పడం విడ్డురంగా ఉందన్నారు , అర్హుల జాబితాలో గిరిజనేతర వ్యక్తులను వివాహం చేసుకొని కూడా ఠీగి రిజర్వేషన్ పేరును ఉపయోగించుకొని ప్రభుత్వ ఫలాలు



పొందాలని ప్రయత్నిస్తున్నారని అధికారులకు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతం లో ఆదివాసీలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరినారు. ప్రభుత్వం సాధారణ గ్రామసభలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## మానుకోట ఓబిసి ఉపాధ్యక్షునిగా అల్లి దుర్గేష్

మహబూబాబాద్ టౌన్,జనవరి22,(ప్రభాతవార్త):



మహబూబాబాద్ మున్సి పాలిటి పరిధిలోని 15వ వార్డుకు చెందిన అల్లి దుర్గేష్‌ను పట్టణ ఓబిసి ఉపాధ్యక్షునిగా ఓబిసి పట్టణ అధ్యక్షుడు లింగాల వీరభద్రంగౌడ్ నియమించగా బుధవారం ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ క్యాంపు కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దుర్గేష్ గత పది సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా కొనసాగుతూ గత శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషిచేశారని వారి సేవలను గుర్తించి పట్టణ ఓబిసి ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగిందన్నారు. అల్లి దుర్గేష్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్, ఓబిసి పట్టణ అధ్యక్షుడు లింగాల వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు, వేయి గొంతుకల సభను విజయవంతం చేయాలి

**-ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షుడు చాగంటి రమేష్**

మరిపెడ,జనవరి22,(ప్రభాతవార్త):



లక్ష డప్పులు, వేయి గొంతుకల సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పిఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు చాగంటి రమేష్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక 3వ వార్డు సీతారాంపురం కాలనీలో సంఘం మండల అధ్యక్షుడు ఐనాల పరుశురాములు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7న తలపెట్టిన లక్ష డప్పులు, వేయి గొంతుకల సభలో అధిక సంఖ్యలో మాదిగలు, మాదిగ ఉపకులాలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మనకు రావాల్సిన వాటాను మనం దక్కించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సామాజిక న్యాయం కేవలం ఎమ్మార్పిఎస్‌తోనే సాధ్యం అన్నారు. ఎస్సీ వర్గీకరణ ద్వారానే మాదిగలకు, మాదిగ ఉపకులాలకు ఉద్యోగ అవకాశాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో దూడపాక వెంకన్న, ఇరుగు రవి, కంచనపల్లి దయాకర్, జినక స్వామి, వెంకటేశ్వర్లు, చింత వెంకన్న, ప్రసాద్, ముత్తయ్య, ఉప్పలయ్య, రంగన్న, రమేష్, శ్రీనివాస్, అనంతగిరి, గురవయ్య, రవి, విక్రమ్, అశోక్, సతీష్, సురేష్, మల్సూర్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు

మహబూబాబాద్,జనవరి22,(ప్రభాతవార్త):

గుడుంబా నియంత్రణలో భాగంగా వరంగల్ డిప్యూటీ కమిషనర్ జి.అంజన్‌రావు, మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి బి.కిరణ్‌ల ఆదేశాల మేరకు మండలంలోని అనంతారం, సుందరయ్యనగర్, సీత్లాతండా, గార్ల మండలకేంద్రం, కురవి మండలంలోని పెద్దతండా, తాట్యతండాలో మహబూబాబాద్ ఎక్సైజ్, డిటిఎఫ్ సిబ్బంది గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 7గురిపై కేసులు నమోదు చేసి 41లీటర్ల సారాయి, 200లీటర్ల బెల్లంపానకం, 20కిలోల బెల్లం, 10కిలోల పటిక, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎక్సైజ్ ఎస్సైలు జి.మౌనిక, ఆర్.కిరిటి, పాల్గొన్నారు.



## పూర్తిస్థాయిలో వైద్యులను నియమించాలి



గార్ల, జనవరి22 (ప్రభాతవార్త):

మండల కేంద్రంలో 5కోట్ల రూపాయలతో అట్టహాసంగా నిర్మించిన 30పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు లేక రోగులు అనేక అవస్థలు పడుతున్నారని, పూర్తి స్థాయిలో వైద్యులు, సిబ్బందిని నియమించాలని సిపిఎం జిల్లాకార్యదర్శి వర్గసభ్యులు కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆసుపత్రి వసతుల సర్వేనిమిత్తం ఆసుపత్రికి వచ్చిన కేంద్ర పరిశీలన బృందం అధికారులకు పార్టీమండల కార్యదర్శి అలవాల సత్యవతి, నాయకులతో కలిసి వినతిపత్రం అందించి కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు పూర్తిస్థాయిలో వైద్యులు లేకపోవడంతో నాణ్యమైన వైద్యం కరువైందన్నారు. పోస్ట్‌మార్టం గది ఏర్పాటు చేయాలని, మహిళా వైద్యురాలిని నియమించాలని, రోగులకు తగ్గట్టు తగిన మందులు లేకపోవడం, అత్యవసర సమయంలో వైద్యం అందక సుదూర ప్రాంతాలు ఖమ్మం, మహబూబాబాద్ పట్టణాలకు వెళ్ళాల్సిన దుస్థితి ఏర్పడిందని, ఇప్పటికైనా పూర్తిస్థాయిలో వైద్యులు, సిబ్బంది, మహిళా వైద్యురాలిని, అవసరమైన మందులు కొరత లేకుండా చూడాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు అంబటి వీరస్వామి, కుంట రామకృష్ణ, సంగు నాగరాజు, మైసా అశోక్, కందునూరి సుజాత, పద్మావతి, ఉమా, కోటయ్య, సాయి, రమేష్, వెంకటేష్, రాము, ఎల్లయ్య, తదితరులున్నారు.

## రోగులకు అందుబాటు ఉండి మెరుగైన వైద్యం అందించాలి

**-సిహెచ్‌సి ఆసుపత్రిని సందర్శించి సూచనలు చేసిన కేంద్రం బృందం**

గార్ల, జనవరి22 (ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు నిత్యం అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని కేంద్ర ప్రభుత్వ పరిశీలన బృందం అధికారి షంతిల్‌కుమార్, జాతీయ ఆరోగ్య మిషన్ జిల్లా ప్రోగ్రాం అధికారిణి నిలోహణ,లు అన్నారు. బుధవారం తమిళనాడులోని గాంధిగ్రాంకు చెందిన పాపులేషన్ రిసెర్చ్ సెంటర్ అధికారి షంతిల్ కుమార్ ఆధ్వర్యంలో కేంద్రబృందం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఈసందర్భంగా ఆసుపత్రిలోని ఓపివార్డులను, ల్యాబ్‌ను, ఇంజక్షన్‌గదిని, ఆపరేషన్ థియేటర్, ఆసుపత్రిలోని మౌళిక సదుపాయాలను పరిశీలించి, రోగులకు అందిస్తున్న వైద్యసేవలు, కల్పిస్తున్న వసతులు, వైద్యసిబ్బంది పనితీరును సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్‌గౌడ్‌ను వివరాలను అడిగి తెలసుకున్నారు. ఈసందర్భంగా వైద్యులు, వైద్యసిబ్బంది రాకపోకలు సాగించకుండా నిత్యం రోగులకు అందుబాటులో ఉండాలని వైద్యులు, సిబ్బందికి సూచించారు. బయోవ్యర్థాలను తొలగించేందుకు ప్రత్యేక ఏజన్సికి అందించాలని వైద్యఅధికారులకు సూచించారు. ఆసుపత్రి సందర్శనలో పరిశీలించిన సమస్యలను ప్రభుత్వానికి నివేదిక అందిస్తామన్నారు. ఆసుపత్రి వైద్యాధికారులు డాక్టర్ హన్మంతరావు, డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్, వైద్యసిబ్బంది, తదితరులున్నారు.

## అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమఫలాలు అందుతాయి

గార్ల, జనవరి22 (ప్రభాతవార్త):

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతిఒక్కరికి అందుతాయని తహశీల్దార్ రవీందర్, ఎంపిడిఓ మంగమ్మ,లు సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇంధిరమ్మ ఇండ్లు, రైతుభరోసా, ఇంధిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు అమలకు బుధవారం మండల పరిధి పుల్లూరు, సీతంపేట, ముల్కనూరు, రాంపురం గ్రామాలలో ఏర్పాటు చేసిన గ్రామసభలలో వారు పాల్గొని మాట్లాడారు. సంక్షేమపథకాలకు సంబంధిత పేర్లు రాని అర్హులైన వారు ఆయా గ్రామసభలలో ధరఖాస్తులు చేసుకోవాలని ఆయా గ్రామస్తులకు సూచించారు. డిప్యూటి తహశీల్దార్ సుధాకర్, ఏఓ రామారావు, ఇరిగేషన్‌ఏఈ వంశీ, ఆర్ఐ స్వప్న, ఆయ పంచాయితీల కార్యదర్శులు కబ్బాకుల రామకృష్ణ, వెంకటేశ్వర్లు, అభిలాష్, ఏఈఓలు కిరణ్, రాజ్యలక్ష్మీ, పూజిత, మేఘన, జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, తదితరులున్నారు.

## డిగ్రీకళాశాలలో ముందస్తు రంగోలి వ్యాసరచన పోటీలు

గార్ల, జనవరి22 (ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణతంత్ర దినోత్సవం, ఓటర్ల దినోత్సవాలను పురస్కరించుకొని ముందస్తుగా రంగోలి, వ్యాసరచన పోటీలను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.రాజు తెలిపారు. గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని ముందస్తు రంగోలి ముగ్గుల పోటీలతో పాటు ఓటర్ల దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలను బుధవారం కళాశాలలో విద్యార్థులకు నిర్వహించారు. ఈసందర్భంగా ఓటరు దినోత్సవం, ఓటుహక్కు సద్వినియోగం, ఓటువినియోగం ఎంతపవిత్రమైందో, ఓటు సద్వినియోగం చేసుకోకపోవడం వలన కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను గణతంత్ర దినోత్సవం 26న అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు టి. నాగూరు, డాక్టర్ ఎం. రామ్మోహన్ రావు, డాక్టర్ చార్లీ, బి.పున్నమి చందర్, ఏ. రాజేష్, డాక్టర్ జి. సుందరయ్య, కె. శ్రీనివాస్, ఎం.వీరన్న, బోధనేతర సిబ్బంది హరికృష్ణ, పద్మ, విద్యార్థులు, తదితరులున్నారు.

## ఆర్టీసీ డిపోలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం

నర్సంపేట, జనవరి 22, (ప్రభాతవార్త



పట్టణంలోని ఆర్టీసి డిపోలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవ కార్యక్రమాన్ని డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి ఆధ్వర్యంలో బుదవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ మోటర్ వేకిల్ ఇన్‌స్పెక్టర్ ఆర్.శోభన్‌బాబు ముఖ్య అతిథిగా హాజరై డిపోలో పనిచేస్తున్న డ్రైవర్ సోదరులకు అందరి ఉద్యోగులకు డ్రైవింగ్ చేసే సమయంలో రోడ్డు భద్రత నియమాలు పాటించుకుంటూ జాగ్రత్తగా ఉండాలని ముఖ్యంగా ఉద్యోగులు డ్యూటీకి వచ్చే ముందు ఇంటికి పోయే ముందు తప్పకుండా హెల్మెట్ ధరించాలని కోరారు. అనంతరం ఉత్తమ డ్రైవర్‌లకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ భవాని, అసిస్టెంట్ ఇంజనీర్ ప్రభాకర్, సూపర్ వైజర్లు డా.నారాయణ, ఏడీసీలు సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి, ఎస్‌డీఐ వెంకటేశ్వర్లు, డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకలకు ఆహ్వానం

నెక్కొండ, జనవరి 22, (ప్రభాతవార్త



నెక్కొండ మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపిపి గటిక అజయ్‌కుమార్‌కి ఢిల్లీలో జరిగే 76వ గణతంత్ర వేడుకలకు ఆహ్వానం అందించి. కర్తవ్య పత్‌లో జరిగే వేడుకలో ఆయన పాల్గొననున్నట్లు తెలిపారు. ఎంతో అరుదైన ఈ అవకాశం రావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. పలువురు నాయకులు, అభిమానులు, మండల వాసులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.




# జాబితాలో పేరు లేకుంటే దరఖాస్తు ఇవ్వాలి

## కలెక్టర్ రాహుల్ శర్మ

*కాటారం,జనవరి 22, ప్రభాతవార్త*



జాబితాలో పేరు లేకుంటే దరఖాస్తు ఇవ్వాలని కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. రెండవ రోజు జరుగుతున్న ప్రజాపాలన గ్రామ సభలో ఆయన కొత్తపల్లి, ధన్వాడలో పాల్గొన్నారు. కొత్తపల్లిలో రేషన్ కార్డు కొరకు దరఖాస్తు ఇవ్వడానికి వచ్చిన సమ్మక్కతో కలెక్టర్ ముకాముఖీ అయ్యారు. ఈ సందర్భంగా గ్రామసభకు విచ్చేసిన ప్రజలకు జాబితా లో పేరు లేకుంటే దరఖాస్తు ఇవ్వాలని ప్రజలకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పథకాలు అమలు ప్రక్రియ నిరంతరం ఉంటుందని, పేర్లు లేని ప్రజలు దరఖాస్తు లు ఇవ్వాలని సూచించారు. దరఖాస్తులు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరి నుండి నాలుగు పథకాలకు దరఖాస్తులు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామసభలకు ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రైతుభ రోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల వంటి సంక్షేమ పథకాలు అందించడం కోసం గ్రామ సభలు నిర్వహించడం జరుగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం జరుతున్న గ్రామాలలో గ్రామ సభలలో కేవలం దరఖాస్తు దారుల జాబితా మాత్రమే చదవడం జరిగుతుందని దరఖాస్తు దారుల జాబితాలో కొన్ని చోట్ల పేర్లు నమోదు కాలేదని దృష్టికి తేగా గ్రామసభలలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. వచ్చిన దరఖాస్తులు అధికారులు ఆన్లైన్ లో నమోదు చేసి క్షేత్రస్థాయిలో దరఖాస్తు దారుల విచారణ జరిపి అర్హులను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 24 వరకు గ్రామసభలు కొనసాగనున్నాయని, పలుచోట్ల గ్రామసభల్లో ఇందిరమ్మ ఇళ్ల అర్హుల జాబితాలో సొంత ఇల్లు ఉన్న వారిని, ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారిని చేర్చారంటూ ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారని అలాంటి వారి పేర్లను గుర్తించి వెంటనే అధికారులు తొలగిస్తారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డిఆర్డిఓ నరేష్, తహసిల్దార్ నాగరాజు, ఎంపిడిఓ బాబు, డి.ఎస్.పి రామ్మోహన్ రెడ్డి, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి రాజు తదితరులు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ సాధించిన ట్రైబల్ గురుకులం హ్యాండ్బాల్ అకాడమీ క్రీడాకారులు

*కాటారం, జనవరి 22, ప్రభాతవార్త*



46వ తెలంగాణ స్టేట్ లెవెల్ జూనియర్ బాయ్స్ హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ 2025 ఈనెల 18 నుండి 20 వరకు జరిగిన టోర్నమెంట్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వరంగల్ జిల్లా పై ఫైనల్ లో 18 16 స్కోర్ తో అత్యంత ప్రతిభ కనబర్చి గోల్డ్ మెడల్స్ సాధించడం జరిగింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టు తరుపున జితేందర్, వంశీ,చందర్, చంటి చందులల్ పాల్గొని కరీంనగర్ టీం కెప్టెన్ గా జితేందర్ వ్యవహరించారు. మరియు బెస్ట్ ప్లేయర్ అవార్డు కూడా సాధించిన్నట్లు తెలిపారు. మహబూబ్ న గర్ టీం తరుపున శేషు ఆడడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ హరిగొప్పులు రాజేందర్ ,వైస్ ప్రిన్సిపాల్ ఏ .మాధవి , జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ ఎం . వెంకటయ్య ,పీడీ మహేందర్ , పీఈటి శ్రీనివాస్, కోచ్ వెంకటేష్, ఉపాధ్యాయులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతి విద్యార్థికి అపార్ ఐడీ తప్పనిసరి

### కాటారంలో అపార్ వర్క్ షాప్ను పరిశీలించిన డీఈవో రాజేందర్

*కాటారం, జనవరి 22, ప్రభాతవార్త*



దేశ పౌరులకు ఆధార్ కార్డు ఏవిధంగా ఉంటుందో, ప్రతి విద్యార్థికి అపార్ (ఆటోమెటేడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రి) ఐడీ తప్పనిసరిగా ఉండాలని జిల్లా విద్యాధికారి (డీఈవో) రాజేందర్ అన్నారు. కాటారం మండలకేంద్రంలోని తెలంగాణ గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన అపార్ వర్క్ షాప్ ను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ..అపార్ ఐడీ ద్వారా విద్యార్థుల డేటా నిర్వహణలో పారదర్శకతను పెంచడమే కాకుండా, విద్యా డేటాను ఒకేచోట నిల్వ చేస్తుందన్నారు. ప్రతి విద్యార్థికి ప్రత్యేక గుర్తింపు ఐడీ ఉండే విధంగా అన్ని పాఠశాలలు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇది పాఠశాలల నిర్వహణను సులభతరం చేయడంతో పాటు, విద్యార్థులకు భవిష్యత్ అవసరాలను అందించడంలో సహాయపడుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్లానింగ్ అధికారి రాజగోపాల్, జీసీడిఓ శైలజ .ఎంఈవో శ్రీదేవి, ప్రిన్సిపాల్ రాజేందర్, ఎంఐఎస్ కో ఆర్డినేటర్ సుదర్శన్, వైస్ ప్రిన్సిపాల్ మాధవి, ఉన్నారు.

## పద్మశాలి సంఘం మండల అధ్యక్షులుగా మంతెన సతీష్

*రేగొండ, జనవరి 22 ప్రభాత వార్త :*



పద్మశాలి సంఘం మండల అధ్యక్షులుగా మంతెన సతీష్ ను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పద్మశాలి కులస్తుల కోసం పనిచేస్తున్న మండల కేంద్రానికి చెందిన సతీష్ ను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షులు మంతెన సతీష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన టిఆర్పిఎస్ రాష్ట్ర రాజకీయ విభాగం నాయకులు ఇప్పకాయల నరసయ్య, జిల్లా అధ్యక్షులు ఎలుగొండ రాజేంద్రప్రసాద్ కు, పద్మశాలి కుల పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. పద్మశాలి కుల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు.

## సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్రసత్యనారాయణరావు

*టేకుమట్ల జనవరి 22 ప్రభాతవార్త*




రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలు నిరంతర ప్రక్రియని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం టేకుమట్ల మండలంలోని అంకుశపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన. ప్రజా పాలన గ్రామసభకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26న ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు లబ్ధిదారుల ఎంపికకు జనవరి 16 నుండి 20వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో విచారణ తదుపరి లబ్ధిదారుల ఎంపికకు ఈనెల 21 నుండి 24వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహిస్తామని అన్నారు. అంకుషాపూర్ గ్రామపంచాయతీలో ఇందిరమ్మ కమిటీలు, గ్రామస్తుల సహకారంతో గ్రామసభలో పథకాలకు గుర్తించిన లబ్ధిదారుల జాబితాను చదివి వినిపించడం జరిగిందన్నారు. ఎవరు కూడా ఆధర్య పడకూడదు జాబితాలో పేరు రానివారు, అర్హులైన వారు ఉంటే గ్రామ సభలో కానీ, మండల పరిషత్ త్ అభివృద్ధి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు. టేకుమట్ల మండల ప్రత్యేక అధికారి శైలజ, టేకుమట్ల తాసిల్దార్ కే విజయలక్ష్మి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పనస అనిత, టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్, వ్యవసాయ అధికారులు ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్, దొంతుల శ్రీనివాస్, తోట గట్టయ్య, కూర రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్ని పాఠశాలలో ఓటర్స్డే నిర్వహించాలి

*మహబూబాబాద్ రూరల్,జనవరి22,ప్రభాతవార్త:*

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని జనవరి 25న జిల్లాలోని అన్ని పాఠశాలలో ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ.రవీందర్రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ రోజున ప్రతి పాఠశాలలో డెమెక్రసి, ఎలక్టోరల్ పార్టీసిపెషన్ అంశంపై వకృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించాలని తెలిపారు.

## ఆర్థిక పునరావాస పథకంకు దరఖాస్తుల స్వీకరణ

### జిల్లా సంక్షేమ శాఖ అధికారి కే చిన్నయ్య.

*భూపాలపల్లి రూరల్, జనవరి 22, ప్రభాతవార్త:*

దివ్యాంగులు ఆర్థిక స్వాలంబన పొంది ఇతరుల మాదిరిగా సాధారణ జీవనం గడపడానికి వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు, సేవా వ్యాపారములను స్థాపించుకొని జీవనోపాధి పొందాలనే ఉద్దేశ్యంతో త ప్రభుత్వం దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా ఉవ్యాంగులకు ఉపాధి పునరావాస పథకం ప్రవేశ పెట్టబడిందనీ, ఈ పథకానికి జిల్లాలోని అర్హులైన దివ్యాంగుల నుండి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి కే చిన్నయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రింది బ్యాంకు లింకేజీ లేకుండా నేరుగా రూపాయలు రూ.50 వేల సబ్సిడీతో 202425 ఆర్థిక సంవత్సరానికి మన మన జిల్లాకు 12 యూనిట్ల ద్వారా రూ 6 లక్షల సబ్సిడి మంజూరు చేయడం జరిగినదన్నారు. 202425 సంవత్సరమునకు లబ్దిదారుల ఎంపిక ఆన్ లైన్ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన దివ్యాంగులు ఈ పథకంకు డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యూ. ఎల్ జి ఓ బి ఎం ఎం ఎస్. సి జి జి. జి ఓ వి .ఇన్ వెబ్ సైట్ లో ఫిబ్రవరి 2వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ పథకం కింద అర్హతలు 1. కనీస దివ్యంగాత్వం 40 శాతం పైన ఉండాలి. 2. 18 నుండి 55 సంవత్సరాల వయస్సులోబడి ఉండాలి. 3. ఆదాయ పరిమితి గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1.5న్న లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ 2 లక్షల లోబడి ఉండాలు. 4. గత 5 సంవత్సరాలలో ఈ పథకం కింద లబ్ది పొందకుండా ఉండాలి. 5. కుటుంబాన్ని యూనిట్ గా తీసుకుంటారు. 6. పరిపక్వం కలిగి ఉన్న దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకై 96523 11804 నంబరు ను సంప్రదించాలని కోరారు.

## ఫిబ్రవరి 2న జరిగే యుద్ధభేరి సభను విజయవంతం చేయాలి

*గణపురం జనవరి 22 ప్రభాతవార్త*

ఫిబ్రవరి 2న హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ కళాశాల మైదానంలో నిర్వహించే బీసీ రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని సంఘీభావంగా బత్తుల సిద్దేశ్వర అధ్యక్షతన భారీ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో బీసీ సోదరులు తరలిరావాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాఅధ్యక్షులు మున్నూరు కాపు సంఘం పెండ్యాల సంపత్ పటేల్, ఓబీసీ జేఏసీ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ జంగిలి శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు భూపాలపల్లి జయశంకర్ జిల్లా మున్నూరు కాపు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

*జనవరి 22, ప్రభాతవార్త బాలసముద్రం*

:అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని వరంగల్ నగర మహాపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ గొడిశాల రవీందర్ గౌడ్ అన్నారు. స్థానిక నక్కలగుట్ట మున్సిపల్ కార్యాలయంలో 51 డివిజన్ వార్డు సభ జరిగింది. ఈ సభలో మున్సిపల్ రెవిన్యూ అధికారి దేవరాజు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న గొడిశాల రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న డివిజన్ అధ్యక్షుడు కొండ నాగరాజు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని, ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీపై వస్తున్న అపోహలు కార్యకర్తలు తిప్పి కొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు రవి నాయక్ సాయిరాం యాదవ్, బేతి సబితా రెడ్డి, కట్టంగూరు శ్రీనివాస్ రెడ్డి, నవీన్, డివిజన్ నాయకులు కడప రాజు, షేక్ అఫ్జల్ భాయ్, జాఫర్, అరుణ, కోటి పాల్గొన్నారు.



## అంబేద్కర్ కు జాతీయ యువ తేజం అవార్డు అందజేత

*రాయపర్తి ప్రభాతవార్త జనవరి 22*

:తెలుగు సంస్కృతి, తెలుగు వైభవం,సాహిత్యం కళల పరిరక్షణ రంగంలో చేస్తున్న కృషిని గుర్తిస్తూ వరల్డ్ రైటర్స్ ఫోరమ్,వరల్డ్ పోయెట్రీ అకాడమీ రికార్డ్స్ వారు మహిళ ఎటు వైపు,కాలుష్యమే కారుణ్య మరణాలు,అమ్మ నాన్నలది వృథా శ్రమేనా,ఏది అసలైన బాల్యం మొదలైన మరెన్నో సామాజిక స్పృహ కలిగిన కవితలను పాటలను గుర్తించి రాయపర్తి మండలం గట్టిగల్ గ్రామానికి చెందిన కవి,పాటల రచయిత ఇల్లందుల అంబేద్కర్ (బురహాన్ పల్లి పంచాయతీ కార్యదర్శి)కు యువ తేజం జాతీయ యువ ప్రతిభా పురస్కారాన్ని ఈ నెల 21న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము విజయవాడ పట్టణంలోని శ్రీ కౌత పూర్ణనంద్ విలాస్ కళా వేదిక యందు



జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డు అందజేశారు.ఈ సందర్భంగా శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కె.ప్రతాప్ అభినందిస్తు ఇలాగే మరెన్నో సామాజిక ఇతి వృత్తాంతం కలిగిన సాహిత్యం సమాజానికి అందించాలని సూచించడం జరిగింది.ఈ సందర్భంగ పలువురు కవులు,రచయితలు,అధికారులు, మండల ప్రజలు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు .

## ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరికి పథకాలు

*శాయంపేట తహసిల్దార్ కల్వాల సత్యనారాయణ.*

శాయంపేట, జనవరి 22, ప్రభాతవార్త:ప్రభుత్వ నిబంధన ప్రకారం ప్రతి ఒక్కరికి పథకాల అమలుకు చర్యలు తీసుకున్నట్లు స్థానిక తహసిల్దార్ కాల్వల సత్యనారాయణ అన్నారు.ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా బుధవారం మండలంలో మైలారం,మైలరం,జోగంపేల్లి,అరేపల్లి,గట్లకానిపర్తి, హుసేన్ పల్లి,కొత్తగట్టుసింగారంలో ప్రారంభమైన ప్రజాపాలన గ్రామసభల్లో తాసిల్దార్ కాల్వల సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు భరోసా లబ్ధిదారుల



జాబితాను గ్రామసభల్లో విడుదల చేస్తున్నామన్నారు.అర్హులై ఉండి పేరు రాకపోతే మళ్లీ దరఖాస్తు చేసుకుంటే పరిశీలిస్తామని తెలిపారు. ఈ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని చెప్పారు. అర్హులైన వారు గ్రామ పంచాయతీ లో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ లో తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు మున్సిపల్ కమిషనర్ సుష్మ

*పరకాల జనవరి 22 (ప్రభాత వార్త)*

అర్హులైన వారందరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని పరకాల పురపాలక సంఘం కమిషనర్ సుష్మ తెలిపారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పురపాలక సంఘం పరిధిలోని 3,4,15,16,17,22 వార్డుల సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ...గతంలో దరఖాస్తులు ఇచ్చి,జాబితాలో పేర్లు రానివారు ఇప్పుడు దరఖాస్తులు ఇవ్వవచ్చని ఆమె స్పష్టం చేశారు. ఆయా పథకాల కింద అర్హులు తప్పిపోకుండా అర్హత ఉన్న ప్రతి లబ్దిదారునికి లబ్ది కలిగించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు.ఆయా పథకాలకు నూతనంగా సమర్పించే దరఖాస్తులను పకడ్బందీగా రిజిస్టర్ లో నమోదు చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా నిరంతరం కొనసాగుతుందని, అందువల్ల ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె పునరుద్ఘాటించారు.కొత్త రేషన్ కార్డుల పంపిణీ,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు అధికారులు ఫీల్డ్ వెరిఫికేషన్ చేయడం జరిగిందన్నారు.వెరిఫికేషన్ జాబితాను వార్డు సభలలో సభ్యులకు



వినిపించమన్నారు.అర్హత ఉండి జాబితాలో పేరు లేని వారి గురించి సభలలో ఏర్పాటు చేసిన కౌంటర్లలలో దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు.కొత్త రేషన్ కార్డుల జారీకి,కార్డు లో మార్పులు చేర్పుల కోసం ప్రజాపాలన కార్యక్రమం సోషియో ఎకనమిక్ సర్వే ద్వారా సేకరించిన డేటా ఆధారంగా దరఖాస్తు చేసుకున్న జాబితాను సిద్ధం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, కౌన్సిలర్లు పాలకుర్తి గోపి, ఆర్ పి జయంత్ లాల్, కొలనుపాక భద్రయ్య, పురండా సంతోష్, బండి రమాదేవి సారంగపాణి, చందుపట్ల సుజాత సాయి తిరుపతి రెడ్డి, మున్సిపల్ ఆర్ ఓ రఘు, ఖురేషి, ఏఈఓ శైలజ, జూనియర్ అసిస్టెంట్ గంజి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, వార్డు అధికారులు, మెప్మా ఆర్ పి లు, ఆరోగ్యశాఖ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు

## వేలేరు మండల కేంద్రంలోని ప్రజా పాలన గ్రామసభ

*వేలేరు జనవరి 22 ప్రభాతవార్త.*

ఈరోజు వేలేరు మండలంలోని మండల తాసిల్దార్ ఆధ్వర్యంలో వేలేరు గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభలో ప్రజా పాలనకు సంబంధించిన నాలుగు కార్యక్రమాలలో లబ్ధి పొందిన వారి గురించి లిస్ట్ అవుట్ చేయడం జరిగింది. రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల లబ్ధిదారుల వివరాలను పొందుపరిచి వారి వివరాలు తెలపడం జరిగినది రానివారికి కొత్తగా అప్లై చేసుకోవడానికి అవకాశాన్ని కల్పించడం జరిగింది ఈరోజు చేసుకొని యెడల వారు వారి మండల కేంద్రంలోని అప్లై చేసుకోవడానికి అవకాశాన్ని కల్పించారు ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ కవిత గారు మాట్లాడుతూ రైతు భరోసా కార్యక్రమంలో తీసివేయబడిన అన్ని భూముల వివరాలను ఆయా రైతులకు తెలపడం జరిగింది. ఇందులో భాగంగా రైతులు మరియు ప్రజలు వారి వారి అభిప్రాయాలను వెలిబుచ్చడం జరిగింది వారికి సంబంధించిన సందేశాలకు సమాధానాలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల తహసిల్దార్ కోమి, ఎంపీడీవో లక్ష్మి ప్రసన్న స్పెషల్ ఆఫీసర్ మల్లయ్య, ఎస్సై సురేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## కోర్టును సందర్శించిన కలెక్టర్

*పరకాల జనవరి 22 (ప్రభాత వార్త )*



పరకాల జూనియర్ సివిల్ కోర్టును బుధవారం హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోర్టు పరిసరాలను పరిశీలించారు. పరకాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పెండల భద్రయ్య పరకాల సివిల్ కోర్టు సమస్యలను కలెక్టర్ కు వివరించారు. పరకాల సివిల్ కోర్టు ఆవరణలో జడ్జి క్యాంపు కార్యాలయం ఏర్పాటు, పరకాల సబ్ జైల్ ను విస్తరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నారాయణ, ఆర్ అండ్ బి, డి ఈ, ఏఈ, తాసిల్దార్, సీఐ, న్యాయవాదులు, కోర్టు సూపర్డెంట్ నవీన్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సంక్షేమమే మా ధ్యేయం

### ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయ భాను

*జనవరి 22, ప్రభాతవార్త*



బాలసముద్రం :అహర్నిశలు కష్టపడుతున్న ఆర్టీసీ కార్మికుల సంక్షేమమే మా ధ్యేయము అని ఆర్టిసి వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను స్థానిక ప్రభాతవార్తతో అన్నారు. ఆర్టీసీ కార్మికుల కోసం, వారి కుటుంబ సభ్యులకు, మరియు రిటైర్ అయిన కార్మికులకు వారి భార్యలకు, లేక భర్తలకు అత్యవసర సమయంలో హన్మకొండలోని రోహిణి హాస్పిటల్, ఏకశిలా హాస్పిటల్, లక్ష్మీనరసింహ హాస్పిటల్ లలో వారికి అన్ని రకాల చికిత్సలు చేయుటకు ఆర్టీసీ ఎండీ వి.సజ్జనార్ ఆదేశాలతో పై హాస్పిటల్ లో చికిత్స అందించడం జరుగుతుందని అన్నారు. అత్యవసర సమయంలో రోహిణి హాస్పిటల్ లో ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్, జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్, యూరాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, ఆర్థోపెడిక్, న్యూరో సర్జన్, అలాగే ఏకశిలా హాస్పిటల్ లో కార్డియాలజీ, లక్ష్మీనరసింహ హాస్పిటల్ లో గైనిక్ తదితర చికిత్సలకు ఆర్టీసీ హనుమకొండ డిస్పెన్సరీ డాక్టర్ల ద్వారా రిఫరల్ లెటర్ తీసుకొని పై హాస్పిటల్ లో చికిత్స కొరకు వెళ్లవచ్చని తెలియజేశారు. గత కొద్దిరోజులు క్రితం ఆర్టీసీ హనుమకొండ డిస్పెన్సరీ డాక్టర్లపై దుష్ప్రచారం జరిగిందని, దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నాను అని అన్నారు. హాస్పిటల్లో ఉన్నటువంటి ఇద్దరు డాక్టర్లు ఓపికతో పేషంట్లకి మంచి ట్రీట్మెంట్ ఇస్తున్నారని ఒకవేళ ఎవరికైనా ఇబ్బంది కలిగితే తన దృష్టికి తీసుకురావాలని అంతేకానీ వాట్సాప్ లలో పత్రికల్లో దుష్ప్రచారం చేయవద్దని అన్నారు. డాక్టర్లపై దుష్ప్రచారం చేస్తే వారిని గుర్తించి వారిపై తగిన చర్య కూడా తీసుకుంటామని అన్నారు.

## ఆర్టీసీ కార్మికుల స్పౌస్ లకు హనుమకొండ డిస్పెన్సరీ లో గ్రాండ్ హెల్త్ చాలెంజ్ ప్రోగ్రాం

*జనవరి 22, ప్రభాతవార్త బాలసముద్రం*

:హనుమకొండ డిస్పెన్సరీ లో నేటి నుండి మూడు రోజులు అనగా జనవరి 23, 24, 25 తేదీలలో ఆర్టీసీ ఎండి సజ్జనార్ మరియు రీజనల్ మేనేజర్ డి. విజయభాను ఆదేశాల మేరకు ఉద్యోగుల స్పౌస్ లకు గ్రాండ్ హెల్త్ చాలెంజ్ నిర్వహిస్తున్నామని హనుమకొండ ఆర్టిసి డిస్పెన్సరీ డాక్టర్లు మన్మోహన్, కీర్తిలు ఒక ప్రకటనలో తెలియజేశారు. గత కొద్దిరోజులు క్రితం కూడా ఉద్యోగుల స్పౌస్ లకు గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ నిర్వహించామని, తిరిగి ఆర్టీసీ ఎండి వి. సజ్జనార్ మరియు రీజినల్ మేనేజర్ డి. విజయభాను ఆదేశాలపై గ్రాండ్ హెల్త్ చాలెంజ్ నిర్వహిస్తున్నామని, ఇట్టి అవకాశాన్ని వరంగల్ రీజియన్ లోని 9 డిపోల్లో ఉన్న ఉద్యోగుల స్పౌస్ లు( ఉద్యోగుల భార్య లేక భర్తలు ) వినియోగించుకోవాలని ఒక ప్రకటనలో తెలియజేశారు

## బేటీ బచావో బేటీ పడావో గోడ పత్రిక ఆవిష్కరించిన కలెక్టర్ ప్రావీణ్య

*ప్రభాతవార్త సుబేదారి:*

శుక్రవారం రోజున నిర్వహించబోయే జాతీయ బాలికా దినోత్సవం (24.01.2025) పురస్కరించుకొని బుధవారం రోజున మహిళలు పిల్లలు దివ్యాంగులు మరియు వయో వృద్ధుల శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రూపొందించిన గోడపత్రికలను జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ఆవిష్కరించారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి జే జయంతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ నేటి 22 జనవరి 2025 నుండి 8 మార్చి 2025 వరకు బాలికా సాధికారత, బాలికల నిష్పత్తి పెంచేలా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు.

# బీఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు

**ములుగు, జనవరి 22, ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుతాయని కాంగ్రెస్ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షులు చింతల బిక్షపతి తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆయన బుధవారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ నిరుపేదలకు ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను గ్రామసభల్లో మీరు విధిగా పాల్గొని అర్హులైన వారికి లబ్దిదారులకు చేకూరే విధంగా వారి తరపున ప్రాతినిధ్యం వహించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సంక్షేమ పథకాలు. 1 .కొత్త రేషన్ కార్డులు 2 .ఇందిరమ్మ ఇండ్లు 3 .ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 4 .రైతు భరోసా పై టిఆర్ఎస్ పార్టీ వాళ్లు ఎంత ద్రుస్ప్రచారం చేసి నప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీకి చెందిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నారని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తానని ప్రజలను మోసం చేశారని,దళితుల్ని ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేశారని, దళితులకు మూడేకరాల భూమి ఇస్తానని ఇవ్వకుండా మోసం



చేశారని, ఇంటికో ఉద్యోగం ఇస్తానని మోసం చేశారని, ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగులకు మోసం చేశారని,వడ్డీ లేని రుణాలు ఇస్తానని మహిళలు మోసం చేశారాని రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానని రైతులను మోసం చేశారని ,మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని అన్నారు. తెలంగాణ ప్రజలను మోసం చేసింది టిఆర్ఎస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ ఒప్పుకున్న హిధర్మస్య హామీలను ఒకటి ఒకటిగా నిర్వర్తిస్తూ పూర్తిస్థాయిలో ప్రజలకు అందిస్తుందని,ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని చింతనిప్పుల బిక్షపతి గారు అన్నారు.

# 4వ సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

<u>వెంకటాపురం అర్బన్: ప్రభాతవార్త:</u>

ఈనెల 25 నుంచి 28వ తేదీ వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న సిపిఎం నాలుగవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి గ్యానం వాసు కోరారుబుధవారం నాడు స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణంలో మహాసభల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారం లోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మహాసభలలో చర్చించనున్నట్లుగా ఆయన తెలిపారుపేద ప్రజలపై భారాలు మోపుతూ మన వైపు దేశంలో మతోన్మాద భావజాలాన్ని పెంపొందిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మతోన్మాద సమస్యపై పరిష్కారానికి లోతైన చర్చలు ఈ మహాసభలో జరుపుతామని అన్నారురాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆర్ గ్యారంటీ స్కీములు అమలు చేస్తామని చెప్పి కాలయాపన



చేస్తుందన్నారుగత రెండు రోజులుగా జరుగుతున్న గ్రామసభలలో అర్హులైన లబ్ధిదారుల పేర్లు కనిపించడం లేదని గ్రామసభలు వద్ద ప్రజలే ఆందోళనకు దిగుతున్న సంఘటన ఎదురవుతున్నాయని ఎద్దేవా చేశారుఈ రాష్ట్ర మహాసభలకు సిపిఎం అఖిలభారత కోఆర్డినేటర్ ప్రకాష్ కారత్ పార్టీ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, బృందాకరత్, విజయ్ రాఘవన్ హాజరవుతారని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కట్ల నరసింహాచారి మండల కమిటీ సభ్యులు చిట్టెం ఆదినారాయణ తోట నాగేశ్వరరావు సాధనపల్లి దేవి బొగటా సాంబి బొగటా విజయకుమార్ దర్రా ఆనందు గుండమల్ల సాగర్ జీవన్ తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగులకు ఉపాది మరియు పునరావాస పథకం

<u>*ములుగు, జనవరి 22, ప్రభాతవార్త :*</u>

దివ్యాంగులు ఆర్థిక స్వాలంబన పొంది, ఇతరుల వలే సాదారణ జీవనం గడపడానికి వ్యవసాయ మరియు అనుబంధ పరిశ్రమలు, సేవా, వ్యాపారములను స్థాపించుకొని జీవనోపాది పొందాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులు మరియు వయో వృద్దుల సంక్షేమ శాఖ ద్వారా దివ్యాంగులు ఉపాధి మరియు పునరావాస పథకం ప్రవేశ పెట్టబడింది. ఈ పథకం క్రింద బ్యాంకు లింకేజి లేకుండా నేరుగా రూపాయలు రూ.50,000 / సబ్సిడీ ఇస్తుంది .202425 ఆర్థిక సంవత్సరమునకు ఈ పథకం కింద మన జిల్లాకు 08 యూనిట్ల ద్వారా 4. 00 లక్షల సబ్సిడీ మంజూరు చేయడం జరిగినది. 202425 సంవత్సరమునకు లబ్దిదారుల ఎంపిక ఆన్లైన్ ద్వారా జరుగుతున్నది. అర్హులైన దివ్యాంగులు ఈ పథకం కింద లబ్ది పొందడానికి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవలసినదిగా జిల్లా సంక్షేమ అధికారి కె .శిరీష గారు తెలియజేశారు . దరఖాస్తు చేసుకునే దివ్యాంగులు www.tsobmms.cgg.gov.in ఈ యొక్క వెబ్ సైట్ తేది: 23012025 నుండి అందుబాటులోకి వస్తుంది. దరఖాస్తు చేసుకొనే చివరి తేది:02022025.



ఇట్టి విషయాన్ని దివ్యంగా సోదరులు గమనించగలరు. ఈ పథకం కింద అర్హులు: 1.కనీస దివ్యంగత్వం 40 శాతం పైన ఉండాలి 2. 21 నుండి 55 సంవత్స రాల వయస్సులోబడి ఉండాలి 3.ఆదాయ పరిమితి 1.5 లక్షలకు - గ్రామీణ ప్రాంతాలలో, 2 లక్షలు - పట్టణ ప్రాంతాలలో ములుగు జిల్లా లోని దివ్యాంగులు ఈ పథకం కింద లబ్ది పొందడానికి 23012025 నుండి 02022025 వరకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.గమనిక: గతంలో సబ్సిడీ మరియు లోను మంజూరు నిమిత్తం దరఖాస్తు చేసుకొని ఇట్టి పత్రికా ప్రకటన వెలువడిన తేది వరకు ఎలాంటి సబ్సిడీ మంజూరు కాలేని, పెండింగు దరఖాస్తుదారులు తిరిగి పైన తెలిపిన వెబ్ సైట్ నందు కొత్తగా మరల దరఖాస్తు చేయుకోనవలయును.ఇతర వివరాలకై జిల్లా సంక్షేమ అధికారి, మహిళ, శిశు, దివ్యాంగుల మరియు వయో వృద్దుల సంక్షేమ శాఖ,ములుగు గారిని అన్ని కార్యాలయ పనివేళలలో సంప్రదించగలరని తెలియజేయడమైనదని ఆమె తెలిపారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ పథకాలు వర్తింపజేయాలి

**బిజెపి మండల అధ్యక్షుడు రామెళ్ల రాజశేఖర్**

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం)** ప్రజాపాలన గ్రామసభల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులందరికీ అందించాలని బిజెపి మండల అధ్యక్షుడు రామెళ్ల రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.బుధవారం బిజెపి బృందం ఆధ్వర్యంలో తహసిల్దార్ లక్ష్మీ రాజయ్యకు వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాదారు.ప్రస్తుత అధికార పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను అమలు పర్చడంలో వైఫల్యం చెందారని ఆరోపించారు. ప్రస్తుతం గ్రామ సభల పేరుతో పేద ప్రజలను గందరగోళానికి గురి చేస్తుందని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇల్లు,రైతు భరోసా పథకాలలో ప్రతి ఒక్కరికి వర్తింప చేయాలనీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అప్పుడే అది ప్రజా పాలన అవుతుందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు ప్రధానమంత్రి ఆవాస యోజన, నేటి మోడీ ఆవాస్ యోజన కింద కేంద్ర వాటా ఉందని తెలిపారు.ప్రజా పాలన గ్రామసభలలో అధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కాకుండా పేద ప్రజలందరూ అర్హులయ్యే విధంగా చూడాలని అధికారులను ప్రకటనలో కోరారు.బెస్తగూడెం గ్రామపంచాయతీలో జరిగినటువంటి గ్రామ సభలో అర్హులను కాకుండా అనర్హులను లబ్ధిదారులుగా ప్రకటించడాన్ని బిజెపి పార్టీ మండల కమిటీ తరఫున తీవ్రంగా వ్యతిరేకించారు.ఈ పంచాయతీలో కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి అంతా నాఇష్టం అనే విధంగా వ్యవహరించడంతో పంచాయతీ గ్రామాలలో గందరగోళ పరిస్థితి నెలకొందని తెలిపారు.ప్రభుత్వం స్థానికులైనటు వంటి ఐదుగురు సభ్యులతో ఇందిరమ్మ కమిటీని ఏర్పాటు చేయగా కమిటీకి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఆయన సొంత నిర్ణయాలతో ఒక్కడే సర్వే నిర్వహించడంతో నిరుపేదలకు అన్యాయం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అవసరమైతే బెస్తగూడెం గ్రామపంచాయతీలో మళ్లీ రీ సర్వే నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మీపతి,యువ మోర్చా అధ్యక్షుడు నోముల శ్రీ కిషన్,కిసాన్ మోర్చా అధ్యక్షుడు తోట సతీష్,కుంజ నరేందర్,కంపెళ్ళ రవీందర్,రామెళ్ళ గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## ఎస్సైలుగా పదోన్నతి పొందిన వారిని అభినందించిన ములుగు ఎస్పీ

<u>*ములుగు, జనవరి 22, ప్రభాతవార్త :*</u>



ఇటీవల పదోన్నతి పొందిన ఏఎస్సైలు ఎస్సైలుగా ఆరుగురు రామగుండం కమిషనరేట్ నుండి ములుగు జిల్లాకు బదిలీ అయిన వారు ఉన్నారు, ఒకరు ములుగు జిల్ల నుంచి పదోన్నతి పొందినారు.ఈ సందర్భంగా, ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ . పి , ఐ పి ఎస్ గారు ప్రమోషన్ పొందిన అధికారులని శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీ గారు మాట్లాడుతూ, "పోలీస్ శాఖలో పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యతలను కూడా పెంచుతుంది. విధి నిర్వహణలో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, మరింత ఉత్సాహంతో పనిచేసి ప్రజలకు మంచి సేవలు అందించాలి" అని అన్నారు.ప్రమోషన్ పొందిన అధికారులను అభినందిస్తూ, వారు తమ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. సుదీర్ఘ సేవలు, క్రమశిక్షణ, మరియు కృషిని గుర్తించిన ఈ ప్రమోషన్‌లు పోలీస్ విభాగానికి ప్రోత్సాహకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ప్రమోషన్ పొందిన అధికారులు ఎస్పీ గారిని మర్యాద పూర్వకంగా కలుసుకుని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భం పోలీస్ సిబ్బందిలో ఉత్తేజాన్ని పెంచడమే కాకుండా, మరింత నిబద్ధతతో సేవలందించేందుకు ప్రేరణనిచ్చిందని ఎస్పీ గారు అభిప్రాయపడ్డారు.

## వ్యాధి నిరోధక టీకాలు పకడ్బందీగా వేయాలి

**ములుగు, జనవరి 22, ప్రభాతవార్త :** వెంకటాపురం ( రామప్ప) మండలం లోని జవహర్ నగర్ ఉప కేంద్రంలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని సందర్శించి సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ వ్యాధినిరోధక టీకాలు పిల్లలకు సరియైన కాలంలో ఇప్పించాలని ఒకరోజు ముందస్తు వ్యాధి నిరోధక టీకాలు తీసుకునే , పిల్లల



బెన్ఫిషరీ లిస్టును తయారు చేసుకొని పిల్లలను టీకాలు ఇచ్చే కేంద్రానికి తీసుకురావాలని ఆశా కార్యకర్తలకు తెలిపారు. జాతీయ టీబి నియంత్రణ కార్యక్రమం మరియు లెప్రసీ కార్యక్రమ అమలు తీరును సిబ్బందినీ అడిగి తెలుసుకుని టిబి వ్యాధిగ్రస్తుల నమోదు సంఖ్యను పెంచి వారు రెగ్యులర్గా మందులను వాడేటట్టు చూడాలని అలాగే ఇంటింటి సందర్శన కావించి స్పర్శ లేని మచ్చలున్న వ్యక్తులను వెంకటాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వ్యాధిగ్రస్తులను పంపించాలని ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలకు డిఎంహెచ్వో డాక్టర్ గోపాలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిబి మరియు కీటక జనిత లెప్రోసి నిరోధక ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చంద్రకాంత్, ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ సభల్లో నిరుపేదలను గుర్తించి ప్రభుత్వ పథకాలు అమలు చేయాలి,,

**ములుగు, జనవరి 22, ప్రభాతవార్త :** ములుగు లో,. సిపిఐ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లిఖార్జునరావు గారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు, ప్రస్తుతం జరుగుతున్న గ్రామ సభల్లో ఇందిరమ్మ ఇళ్లు కానీ ఇతరత్రా పథకాలు అన్నీ నిజమైన లబ్ధి ధారులకు మాత్రమే అందించాలని సూచించారు, రాబోయే స్తానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ ములుగు,వెంకటాపూర్ కార్యదర్శులు ముత్యాల రాజు, బండి నర్సయ్య, జిల్లా కమిటీ సభ్యులు జక్కుల అయిలయ్య, మాతంగి శ్యామ్,కుమ్మరి సాగర్ ,మణిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి.



**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలంలో ఉన్న 18 గ్రామ పంచాయతీల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి అన్నారు. మండలంలోని మొట్లగూడెం, బుస్సాపూర్, గాంధీ నగర్, పాపయ్యపల్లి, బాలాజీనగర్, రాంనగర్ గ్రామాల్లో గ్రామ పంచాయితీ కార్యదర్శుల సమక్షంలో ప్రజా పాలన గ్రామ సభ సమావేశాలు ఏర్పాటు చేయగా సమావేశాలకు ముఖ్య అతిథిగా గోవిందరావుపేట మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి విచ్చేసి అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అనంతరం ఎల్లారెడ్డి మాట్లాడుతూ,తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తూ తల్లి సోనియమ్మ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వగా, అట్టి రాష్ట్రాన్ని పదేండ్లు రాబందుల్లా ప్రజా ధనాన్ని దోచుకుని, దొరల అహంకారపూరిత చర్యలు తీసుకుంటూ సచివాలయంలోకి సామాన్య ప్రజలను రాకుండా చుట్టూ కంచె వేసుకుని పాలిస్తున్న నైజాం పాలనను గద్దె దించి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సచివాలయం ఎదురుగా ఉన్న కంచెను తొలగించి ప్రజా పాలనను తెలంగాణ రాష్ట్రంలో తెర లేపింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారని అన్నారు. అప్పటి నుండి ప్రజా పాలనలో ప్రజలందరినీ భాగస్వాములు చేసి ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి సంక్షేమ పథకం నిజమైన అర్హులకు చేరాలని ఇంటింటి సర్వే నిర్వహించారు అని అన్నారు. కులలన్నిటికి జనాభా దామాషా ప్రకారం సమంగా పథకాలు అందేలా కుల ఘనన నిర్వహించిన మొట్ట మొదటి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.అలాగే గత సంవత్సరం ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భముగా దేశంలోనే ఏ పార్టీ చేయని రైతు పంట రుణమాఫీ రెండు లక్షల రూపాయలు మాఫీ చేస్తూ దేశానికే దిక్సూచిగా మారింది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఇంకా గ్రూప్స్, మెడికల్ సంబంధిత ఉద్యోగాలు భర్తీ చేస్తే ఇంకా ఇరవై వేల ఉద్యోగాలు వచ్చే నెల వరకు భర్తీ చేసే అవకాశం ఉందని, బి.ఆర్.ఎస్. పార్టీ గత పదేండ్ల పాలనలో లక్ష ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పార్టీ, ప్రజా సంక్షేమాలతో దేశంలోనే సుపరిపాలన అందిస్తున్న ఏకైక పార్టీ అని అన్నారు. అలాగే వచ్చే గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాలుగు పథకాలకు శ్రీకారం చుట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం అని రైతులకు పెట్టుబడి సహాయం కోసం ఏడాదికి ఎకరానికి 12000/ రూపాయలు అందిస్తూ రైతు భరోసా, మొట్ట మొదటి సారి భూమిలేని నిరుపేదలకు కూడా ఏడాదికి 12000/ రూపాయలు అందిస్తూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు లేని వారికి రేషన్ కార్డులు పంపిణీ, అలాగే ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామాల్లో గ్రామ సభలు జరుగుతున్నాయని, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు తగు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. అలాగే ఎవరైనా ప్రజా పాలన దరఖాస్తు ఇచ్చిన కూడా పేరు రాకుంటే మళ్ళీ వారికి ప్రభుత్వం ప్రజా పాలన దరఖాస్తు చేసుకోవడానికి ఒక రోజును కేటాయిస్తుందని ఎవరు ఆందోళన పడాల్సిన వకూడా అవసరం లేదని అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకం వస్తుంది అని అన్నారు. పదేండ్లు బి.ఆర్.ఎస్.పార్టీ ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పార్టీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల, గ్రామాల్లోని సంబంధిత అధికారులు, మండల మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

## దళిత గిరిజన వాడలో బీజేపీ సమిదాన్ విధాన సమావేశం



**ఏటూరునాగారం రూరల్, జనవరి 22(ప్రభాతవార్త).** మండలం కేంద్రంలో వినుకొల్లు చక్రవర్తి బిజెపి మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఎస్సీ 4వ వార్డ్ లో గ్రామ పంచాయతీ పరిధిలో గల దళిత వాడ లో బీజేపీ సమిదాన్ విధాన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పల్ల బుచ్చయ్య ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొని, అంబెడ్కర్ ఆశయ సాధన కోసం ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు ప్రతి నిరుపేదలకు అదేవిదంగా బీజేపీ కార్యకర్తలు చూడాలని అన్నారు. అదేవిదంగా అంబేద్కర్ ఆశయసాధన కోసం ప్రతి దళిత వాడాలో బీజేపీ సమిధన్ విధాన సమావేశం జరిపి రాజ్యాంగ లో అంబేద్కర్ పొందపార్చిన హక్కులనే బీజేపీ అధికారం లోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు అంబెద్కర్ ఆశయాలు తుచ తప్పకుండ అమలు చేస్తున్నా పార్టీ బీజేపీ అన్నారు. స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయినా ఇప్పటికీ ఎక్కువ కాలం కాంగ్రెస్ పార్టీ పాలించింది కానీ అంబేద్కర్ కు ఎలాంటి గౌరవం ఏనాడు ఇవ్వలేదు భారతదేశానికి అంబేద్కర్ చేసిన ఎంతో కృషితో గుర్తించి రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ని భారతరత్న అవార్డు బిజెపి ప్రభుత్వం ఇవ్వడం జరిగింది అలాగే నరేంద్ర మోడీ వచ్చే తర్వాత భారతదేశంలో ఉండబడే ప్రజలందరికీ తెలిసేలాగా చేశారు. జనవరి 26 రిపబ్లిక్ డే రోజున దళిత గిరిజన వాడల్లో జాతీయ జెండా ఎగర వేయాలని భారత రాజ్యాంగం గురించి వివరించాలని ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగ గురించి తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి సత్యం గిరిజన మోర్చా ములుగు జిల్లా అధ్యక్షులు, వావిలాల జనార్ధన్ దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు, మాజీ మండల అధ్యక్షులు గాడిచెర్ల రాజశేఖర్, మండల నాయకులు అట్టిక నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మోసపు విధానాలను గ్రామ సభల్లో ఎండ కట్టండి

*తాడ్వాయి ప్రభాతవార్త 22(జనవరి)*

కాంగ్రేసు మోసపూరిత వాగ్దానాలను ఎండగట్టాలని, మాజి ఆత్మచైర్మెన్ దుర్గం రమణయ్య అన్నారు. మండలంలోని ఈరోజు నార్లాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో స్థానిక ఎన్నికల సమన్వయ కమిటీ మరియు ముఖ్య నాయకులు కాక లింగయ్య,దుర్గం రమణయ్య రేగ నర్సయ్యల ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సందర్భంగా దుర్గం రమణయ్య మాట్లాడుతూ స్థానిక దృష్టిలో పెట్టుకొని ప్రజలను మరోసారి మోసం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ సభలు పేరుతో ప్రజలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వాగ్దానాలు రైతు భరోసా, రైతు రుణమాఫీ, ముసలి వాళ్లకు వికలాంగులకు వీడోలకు ఆసరా పింఛన్లు సైతం పెంచకుండా రైతులకు బోనస్ పైసలు కూడా వేయకుండా దళితులకు దళిత బంద్ ఇవ్వకుండా మళ్లీ స్థానిక ఎలక్షన్లలో గెలవడం కోసం గ్రామసభలు ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాని,రేషన్ కార్డులనే పేర్లతోటి ముందుకొస్తున్నారని ఈ కాంగ్రెస్ మోసపూరిత విధానాలను గ్రామ సభల్లో ఎండగట్టి నిలదీయాలని దుర్గమ్ రమణయ్య పిలుపునిచ్చారు. అదేవిధంగా రాబోయే ఎన్నికలకు పార్టీని సన్నద్ధం చేయాలని ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా నార్లాపూర్ ఎంపీటీసీ పరిధి స్థానిక ఎన్నికల సమన్వయ కమిటీ ని ఎన్నుకున్నారు... 1.పత్తి గోపాల్ రెడ్డి అజ్మీరా 2. రతన్ సింగ్ 3.ఇస్రం కృష్ణంరాజు 4. నల్ల మొక్క లక్ష్మీ నరసయ్య 5.ముల్కం సమ్మయ్య 6.గోపాలపురం సతీష్, 7.సహోదర్, 8.సుభాష్ రెడ్డి, 9.వావిలాల రాజు 10.చందా సాంబశివరావు నర్సాపూర్ ఎంపీటీసీ పరిధి స్థానిక ఎన్నికల సమన్వయ కమిటీ, 1. పాయం కన్నయ్య 2.ముక్తి రామారావు 3.వట్టం శోభన్ బాబు, 4.మంకిడి



రవి 5.గోగు నరేష్ 6.గుండెబోయిన సుధాకర్ 7.నాలి విద్యాసాగర్ 8.యాప సత్యం. ఇట్టి కార్యక్రమంలో తాడ్వాయి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దండుదుల మల్లయ్య, మరియు మండల సమన్వయ కమిటీ సభ్యులు కాక లింగన్న, రేగ నర్సయ్య,రామ సహాయం శ్రీనివాసరెడ్డి, దిడ్డిమోహన్ రావు, జీడి బాబురావు, గోపనబోయిన కొమరన్న, పాయం నర్సింగరావు, ముంద్రాతి రాజమొళి, రేగ నరసయ్య, జాజ చంద్రం,పత్తి గోపాల్ రెడ్డి, తో పాటు బిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు పైడిపల్లి అశోక్, మొక్క భాస్కర్, కొర్నిబిల్లి శేషగిరిరావు, మాజీ సర్పంచ్ గడ్డం అరుణ,సిద్దబోయిన చిన్నక్క శివరాజ్, ఉప సర్పంచ్ అజ్మీర రతన్ సింగ్, నల్ల మొక్క లక్ష్మి సమ్మయ్య, తాడూరి సుభాష్ రెడ్డి, ఓగలబోయిన సహోదర్, గంగసాని మహేష్, ఎడవెల్లి మధు,ఎనగంటి ప్రవీణ్, కోయిలకుంట్ల ప్రసాద్, ధరావత్ రమేష్, వీరెల్లి రామ్మూర్తి, కొప్పరి వెంకన్న, గోపాలపురం సత్తిష్ చారి, ఎనగంటి శ్రావణ్, ఎనగంటి సూర్య, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

## మైనర్లు డ్రైవింగ్ చేయడం ప్రమాదకరం..

రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించాలి..

ఎస్సై తాజుద్దీన్.



**ఏటూరు నాగారం రూరల్, జనవరి 22(ప్రభాతవార్త).**జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా బుధవారం ఏటూరునాగారం ఎస్సై తాజుద్దీన్ సిబ్బందితో కలిసి ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ఐటీడీఏ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఏటూరునాగారం గ్రామంలో వాహనదారులకు, విద్యార్థులకు, యువకులకు ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనంకు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు. నిబంధన ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సిఆర్పీఎఫ్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా గ్రామసభను నిర్వహించాలి...

టిఆర్ఎస్ మండల నాయకులు.

**ఏటూరునాగారం రూరల్, జనవరి 22(ప్రభాతవార్త).** ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాలమేరకు ఏటూరునాగారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో రాజ్యలక్ష్మి ని మర్యాద పూర్వకంగా కలిసి వారికి వినతి పత్రం ఇచ్చిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు. ప్రజా పాలనలో గ్రామ సభలో భాగంగా గ్రామంలో నిర్వహిస్తున్నటువంటి గ్రామసభ తేదీ 24/1/2025 శుక్రవారం రోజున జరిగే గ్రామసభను గిరిజన భవన్ లో నిర్వహించడానికి అధికారులు నిర్ణయించారు. ఒకటో వార్డు నుండి పదో వార్డ్ వరకు గిరిజన భవనం సుమారు నాలుగు కిలోమీటర్లు దూరం ఉంటుంది కాబట్టి ఏటూరు నాగారం మేజర్ గ్రామపంచాయతీ కనుక ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా హై స్కూల్లో గాని ఎంపీడీవో ఆఫీస్ ఆవరణంలో గానీ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా గ్రామ సభలను నిర్వహిస్తే బాగుంటుందని బీఆర్ఎస్ నాయకులు ఎంపీడీవో కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి కాజా పాష, దన్నపునేని కిరణ్, కుమ్మరి చంద్రబాబు, జాడి భోజరావు, కాల రామకృష్ణ, దీపాక శ్రీరామ్, బాసాని శేఖర్, కొండాయి చిన్ని, మాదరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ నాయకులు ఆత్మ విమర్శ చేసుకొని విమర్శలు చేయాలి

## పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ పాలాయి రవికుమార్

నర్సంపేట, జనవరి 22, ప్రభాతవార్త

బిఆర్ఎస్ నాయకులు వారు చేసిన అభివృద్ధి ఏంటో ఆత్మ విమర్శ చేసుకొని కాంగ్రెస్ నాయకులను విమర్శించాలని పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ పాలాయి రవికుమార్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తామని విస్మరించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న క్రమంలో బిఆర్ఎస్ నాయకులు గ్రామసభలకు వచ్చి అడ్డు చెప్పడం గత పది సంవత్సరాల వారి చేతకాని పాలనకు నిదర్శనం. గత పది సంవత్సరాల పాలనలో ఒక్క డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు కానీ, ఒక్క రేషన్ కార్డు గాని ఇవ్వం చేతకాని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదని, పది సంవత్సరాల పాలనలో టిఆర్ఎస్ నాయకులు ఎన్నికలు సమీపిస్తున్న వేళ మీకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరైనాయని టిఆర్ఎస్ నాయకులు సిమెంట్ రోడ్లపై టేబుల్లు వేసుకొని బ్లాక్



అండ్ వైట్ ఆధార్ కార్డు ఒకసారి అవి సరిగా కనబడుటలేదని కలర్ జిరాక్స్ కార్డు కావాలని మరొకసారి ఇండ్ల జాబితా పంచినట్టుగా ఆధార్ కార్డు వసూలు చేసిన చరిత్ర మీది కాదా అని ప్రశ్నించారు. ఎన్నికలు వచ్చినప్పుడు టిఆర్ఎస్ నాయకులకు దొంగ సంక్షేమ పథకాలు గుర్తుకు వస్తాయి, దొంగే దొంగ దొంగ అన్నట్లు ఉంది టిఆర్ఎస్ నాయకుల పరిస్థితి చేస్తుంటే. కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలవ ఇషయంలో మీకేమైనా సందేహాలు ఉంటే స్థానికంగా ఉండే అధికారులను సంప్రదించాలి అప్పుడు కూడా మీ సమస్యలు పరిష్కారం కాకపోతే నిరసన వ్యక్తం చేయాలి కానీ అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డుపడడం సమంజసం కాదు అని గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో ప్రజలను ప్రతిపక్షాలను నిరసన కూడా వ్యక్తం చేయకుండా నిరంకుశ పాలన సాగించిన చరిత్ర బిఆర్ఎస్ నాయకులది కాదా అని ప్రశ్నించారు. ప్రెస్‌మీట్లు పెట్టే ముందు గత పది సంవత్సరాలలో మనం ప్రజలకు చేసిన అభివృద్ధి ఏంటో ఒక్కసారి గుర్తు చేసుకొని ప్రెస్‌మీట్ పెడితే బాగుంటుందన్నారు.

# పేదలకు పథకాలను అందించుటకే గ్రామసభలు,,,,,!!

## ప్రతొక్కరికి పథకం అందుతుంది అధైర్యపడొద్దు

## ఎంపిడీఓ వసూనవాణివెల్లడి

తాడ్వాయి ప్రభాతవార్త(జనవరి22)



పేదలకు చేరెందుకోసమె గ్రామసభహను నిర్వహిస్తున్నానని ఎంపిడిఓ అన్నారు. మండలకేంద్రమైన తాడ్వాయిలో కార్యదర్శ అధ్యక్షతన గ్రామసభను నిర్వహించచరకు. డిప్యూటీ తహశీలదార్ ఇందిరమ్మ ఇళ్లలో ఎంపికైన లబ్దిదారుల పేర్లను చదివిసభలో వినిపుంచారు ఇందులో అర్హులైన పెర్లురానివాళ్లు ఉన్నట్లయితే మళ్లీదరఖాస్తు చెసుకోవచ్చాన్నారు .తాడ్వాయి నర్సింగాపురం, ఇందిరానగరం, గ్రామాలలో ఎంపికైన లబ్దిదారుల జాబితాను చదివి వినిపించారు .అదేవిధంగా ఇందిరమ్మభరోసా లోకూడ అర్హులను తెలిపారు.ఈక్రమంలో గ్రామసభకు హజరైన వివిదవర్గాల ప్రజలు విన్నారు. ప్రజలు గొడవపెడితె నివారించుటకు పోలీసులు భద్రతగా ఉన్నారు.తప్పిపోయినా ,పేర్లుమిస్సైనా వాళ్లుంటె మళ్లీ కౌంటర్లలో అర్జీలు సమర్పించుకోవచ్చన్నారు. ఈక్రమంలో రేషనకార్డు, ఇందిరమ్మఇండ్లు, రైతుభరోసా ఈమూడింటిలో మళ్లీదరఖాస్తు చేసుకుంటున్నారు. గ్రామపంచాయితి, ఎంపిడిఓ కార్యాలయం,లలో అర్జీలకోసం కౌంటర్లను ఏర్పాటుచేశారని, రానివాల్లు వెల్లిఅర్జిలు పెట్టు కుంటున్నారు. మూడుగ్రామాలకు చెందినబ్బిదారులు గ్రామపంచాయితిలోని కౌంటర్ లొ చాలామంది అర్జీలను ?ర్పించారు. ఈకార్యక్రమంలో అగ్రికల్చర్ అధికారి, ఈ జి ఎస్ ,, టీ ఎస్ వెంకటేశ్వర్లు, కారోబార్ బుచ్చిబాబు జి పి సిబ్బంది, మాజి సర్పంచు ఇర్పసునిల్ మండలపార్టి అధ్యక్షులు బొల్లుదేవెందర్,మాజి సింగిల్ విండొ చైర్మెన్ పాకసాంబయ్య ,పాకరాజేందర్, మాజి ఉప సర్పంచు ఆలేటిఇంద్రారెడ్డి,మాజిఆత్మచైర్మెన్ దుర్గంరమణయ్య, మాజి వార్డునెంబర్లు ,మూడుగ్రామాలకు చెందిని మహిళలు యువతీ, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# జాగృతి వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ములుగు, జనవరి 22, ప్రభాతవార్త :

ఈ కార్యక్రమానికి జాగృతి రాష్ట్ర నాయకులు మాద హరీష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ దగ్గర పోస్టర్ ఆవిష్కరించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ.. ఈ నెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవ సందర్భంగా,1950 జనవరి 26 నుండి అమలులోకి తెచ్చుకుని నేటికీ 75వసంతాలు పూర్తి చేసుకున్న సమయంలో భారత రాజ్యాంగం యొక్క అమలు, ఎదుర్కొంటున్న సవాళ్లపై దేశ వ్యాప్తంగా చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క గారి ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీన హైదరాబాద్ భారత రాజ్యాంగం అమల్లో ఎదురవుతున్న సమస్యలు 16అంశాలపై సెమినార్ ఉంటుందని అన్నారు. జాగృతి నాయకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున ఈ సెమినార్ లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ జాగృతి నాయకులు అంతటి రాము గౌడ్ నాజర్ ఖాన్, గునిగంటి హరీష్,భీకటి గణేష్,గన్నేర్ల సంధీప్,పాద్య చంటి,చిర్ర శివ, నవీన్, సందీప్,శివ,సాయి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళాజగతె ఇంటిల్లి పాది ప్రగతి !!

## ములుగు కలెక్టర్ దివాకర్ టిఎస్

తాడ్వాయి(ప్రభాతవార్త(22జనవరి)



ఏజెన్సిలోని మహిళలు ప్రగతిలోకి వస్తె ఇంటిల్లిపాది ప్రగతి సాదిస్తారని కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. తాడ్వాయి మండలంలోని 22 గ్రామాలలో గల ఎస్టీ గ్రామస్థాయి ప్రసిడెంట్లకు శిక్షణ ఇవ్వడం జరిగింది .ప్రభుత్వం అందించే పథకాలతో లబ్దిపొందాలని, వాటిని, వినియేగించుకోవాలని, సూచించారు. మహిళాలు ఆర్థికంగా



స్థిరపడిట్లయితె ఇండ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించు కోవాలని తెలిపారు. ఆర్ డి టి ట్రస్టు చేయుతనిస్తుందని తెలిపారు. ఏజెన్సీలోని మారుమూల గ్రామాలలోని మహిళలు ఆర్థికాభి వృద్ధి సాదిస్తెనె గ్రామాలు ప్రగతిలోకి రాగలుగుతాయని అన్నారు.ఇటీవాలమొండ్యాలతోగు ,లవ్వాలసమీపంలోఅడవిలొ నివశిస్తున్న గొత్తెకోయలు,ఇప్పుడు ఏసమస్య లేకుండా ఉంటున్నారన్నారు .ఇండ్లలోని రుగ్మతలు తొలిగిపోతాయన్నారు. తాడ్వాయి మండలం అన్నింటిలో ఎదిగినప్పుడే సమస్యలు లేకుండా ఉంటాయన్నారు. ఈమండలంలొ వ్యవసాయ పరంగా ఉన్నందున తీరిక సమయం ఎక్కువగా మిగులు తుందని తెలిపారు. ఆసమయాలలో ఇతరపనులను చేసుకోవాలని సూచించారు.ఆర్ డి టి ఎన్నోమండలాలో పేదలకు ఉచితంగా బట్టలు,సోలార్లు, తాగునీటి సౌకర్యాన్ని కల్పించి ఆదుకున్నారని,తెలిపారు. ఎం ఈ ఓ రేగ కేశవరావు డి ఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు,, డిప్యూటితహశీల్దార్ సురేష్ ,ఆర్ డి టి డైరెక్టర్లు, నిరంజన్, సరస్వతి ,,ఏరియా టీంలీడర్లు, సందీప్ ,సుబ్రమణ్యం, ట్రైనర్లు, నర్సింహులు, ధనలక్షి, డాక్టర్ రమేష్ పాల్గొన్నారు.



# అర్హత ఉన్న ప్రతి ఒక్కరు రేషన్ కార్డు ఇందిరమ్మ ఇండ్లకు అప్లికేషన్ చేసుకోవాలి

నర్సంపేట, జనవరి 22, ప్రభాతవార్త




ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని 22వ డివిజన్ కౌన్సిలర్ నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్ అన్నారు. సోమవారం పట్టణంలోని 22వ డివిజన్లో ఏర్పాటు చేసిన వార్డు సభ కార్యక్రమంలో రెవిన్యూ మున్సిపాలిటీ అధికారులతో కలిసి కౌన్సిలర్ వేముల సాంబయ్యగౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేముల సాంబయ్యగౌడ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు వర్తిస్తాయని లిస్టులో పేరు లేకపోయినప్పటికి కొత్తగా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని లబ్దిదారులు ఎవరు నిరాశ చెందొద్దని అన్నారు. పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పది సంవత్సరాలలో ఒక ఇల్లు గాని రేషన్ గార్డు గాని ఇవ్వలేదని ప్రజలు దరఖాస్తులు చేసుకొని విసిగి వేసారి పోరాని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ సంవత్సర కాలంలోనే ఎన్నికల హామీల మేరకు పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. డిప్యూటీ తహసీల్దార్ ఏ.రాజేశ్వరరావు, మున్సిపాలిటీ జూనియర్ అసిస్టెంట్‌ర జాలూరు కావ్య, వి.గణేష్, జె.స్రవంతి, కే.తరుణ్, నాగరాజు, మైసి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంగ్లీషులో భాష నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

ములుగు, జనవరి 22, ప్రభాతవార్త :

ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ములుగులో ఇంగ్లీష్ భాషా ఉపాధ్యాయుల అసోసియేషన్(ఎల్టా), ములుగు మరియు భరత స్వచ్ఛంద సేవా వారి ఆధ్వర్యంలో వివిధ మండలాలలో నిర్వహించిన ఆంగ్ల ఒలింపియాడ్ మరియు ఆంగ్ల భాషా ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించనైనది.ఈ పోటీలలో ఒలింపియాడ్,ఆంగ్ల వ్యాస రచన పోటీ,ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు మరియు అభినందన ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. ఈ పోటీలలో మొదటి విభాగం ఒలింపియాడ్ లో ప్రథమ స్థానం కె.కృష్ణ జెడ్పిహెచ్ఎస్ ఏటూర్ నాగారం గైడ్ టీచర్ ఆర్.మాధురి,ద్వితీయ ఆర్ శ్రీజ జెడ్పీ హెచ్ ఎస్ వెంకటాపూర్ గైడ్ టీచర్ ఎం.డి ఫిరోజ్, తృతీయ స్థానం ఏ.సుష్మశ్రీ జెడ్పీ హెచ్ ఎస్ రామన్నగూడెం గైడ్ టీచర్ కోడి వెంకటేశ్వర్లు,రెండవ విభాగంలో ప్రథమ స్థానం కె.సిరిచందన మోడల్ స్కూల్ బందారు పల్లి గైడ్ టీచర్ ఎన్.కృష్ణ ద్వితీయ స్థానం కె.తేజశ్వి మోడల్ స్కూల్ జవహర్ నగర్ గైడ్ టీచర్ కె.అనురాధ ఉపన్యాస పోటీలో మొదటి విభాగంలో ప్రథమ పి. రుత్విక్ జెడ్పీ ఎచ్ ఎస్ వెంకటాపూర్ గైడ్ టీచర్ ఎం. డి ఫిరోజ్ ద్వితీయ స్థానం జె .అంజని ప్రియ జెడ్పీ హెచ్ ఎస్. చల్వాయి గైడ్ టీచర్ బి.శ్యామ్ సుందర్ రెడ్డి, తృతీయ స్థానం రోష్ణ మయూరి జెడ్పీ హెచ్ ఎస్ ఏటూరు నాగారం, రెండవ విభాగం ఉపన్యాస పోటీలలో ప్రథమ స్థానం టి.జ్యోష్ణవి ఎ. జి. ఎచ్.ఎస్ పెద్ద గొల్లగూడెం గైడ్ టీచర్ పి. బుచ్చిబాబు,ద్వితీయ స్థానం పి. హర్షిత మోడల్ స్కూల్ బందారుపల్లి విజేతలుగా నిలిచారు. వీరందరికీ ములుగు జిల్లా కామన్ పరీక్షల నియంత్రణ అధికారి ఇనుగాల సూర్యనారాయణ ప్రశంసా పత్రాలు అందజేశారు.త్వరలోనే జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా మంచి ప్రతిభ చూపి జిల్లా పేరును నిలపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పదవీ విరమణ చేయనున్న కె.అశోక్ స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ ( దేవగిరి పట్నం) ములుగు జిల్లా ఆంగ్ల ఉపాధ్యాయ అసోసియేషన్ అధ్యక్షులు బి.శ్యామ్ సుందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి అనిత ఆర్గనైజర్ శంకరయ్య తదితర ఉపాధ్యాయులు సన్మానించారు.



# గంటల వ్యవధిలో చైన్స్ స్నాచర్‌ను పట్టుకున్న పోలీసులు

వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త




హనుమకొండ నగరంలో మహిళ వృద్దురాలు మెడ నుండి బంగారు చైన్ దొంగలించిన చైన్ స్నాచర్ ను హనుమకొండ మరియు సిసిఎస్ పోలీసులు సంయుక్తంగా గంటల వ్యవధిలోనే పట్టుకున్నారు. వివరాలను హనుమకొండ పోలీస్ స్టేషన్లో హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి వెల్లడించారు. వరంగల్ జిల్లా, నర్సంపేట మండల కేంద్రానికి చెందిన ములక విజయ్‌కుమార్ (29) హైదరాబాద్‌లోని ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి వద్ద కారు డ్రైవర్ పనిచేస్తూ డబ్బు సంపాదించేవాడు. నిందితుడు ఇదే సమయంలో మద్యానికి బానిసగా మారడంతో చేడు వ్యసనాలకు బానిస ఆయ్యాడు. తనకు వచ్చే అదాయంతో తన జల్సాలకు సరిపోకపోవడంతో నిందితుడు స్నేహితులు, పరిచయస్తుల వద్ద అప్పులు చేస్తూ జల్సాలు చేసేవాడు. ఈ క్రమంలో అప్పు ఇచ్చిన వారు ఇచ్చిన డబ్బు తిరిగి ఇవాల్సిందిగా నిందితుడిపై ఒత్తిడి తీసువస్తుండంతో పాటు, ఇదే విషయంలో నిందితుడుకి భార్యతో గోడవలు జరగడంతో సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నాడు. ఇందుకొసం నిందితుడు ఒంటిగా వేళ్ళే మహిళల మెడలో బంగారాన్ని చోరీలు చేసేందుకు సిద్దపడ్డాడు. నిందితుడు తాను అనుకున్న ప్రకారం మంగళవారం మధ్యాహ్నం 12.15 గంటల సమయంలో కోత్తూరూ జెండా ప్రాంతంలో ఓ వృద్దురాలు ఒంటరిగా కాయగూరలు కోనుగోలు చేసి తిరిగి ఇంటిలోకి తిరిగి వెళ్ళే క్రమంలో ఇంటి గేటు తీసే సమయంలో నిందితుడు ఒక్కసారిగా సదరు వృద్దురాలి మెడలోని బంగారు గోలుసు చోరీ చేసి అక్కడి నుండి తప్పించుకోని పారిపోయినాడు. ఈ సంఘటనపై బాధిత మహిళ వృద్దురాలు హనుమకొండ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయడంతో తక్షణమే అప్రమత్తమైన హనుమకొండ పోలీసులు సిసిఎస్ పోలీసుల సహకారంతో పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని నిందితుడుని పోలీసులు అరెస్టు చేసిన చోరీ చేసిన బంగారు గోలుసును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు ఇదే తరహా లో ఖమ్మం, జనగాం, వరంగల్, కాజీపేట, పర్వతగిరి, సుబేదారి పోలీస్ స్టేషన్ల పరిధిలో చైన్ స్నాచింగ్ లకు పాల్పడ్డాడు. గంటల వ్యవధిలో చైన్ స్నాచర్‌ను పట్టుకోవడంలో ప్రతిభ కబరిచిన హనుమకొండ మరియు సిసిఎస్ పోలీస్ అధికారులు సిబ్బందిని ఏసిపి అభినందించారు.




## 807కిలోల గంజాయిని దహనం చేసిన పోలీసులు

వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త



తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న గంజాయిని పోలీసులు బుధవారం దహనం చేశారు. 32కేసుల్లో స్వాధీనం చేసుకున్న దాదాపు రూ.2.1కోట్ల విలువ గల 807కిలోల గంజాయిని ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, అదనపు డీసీపీ రవి ఆధ్వర్యంలో కాజీపేట మండలం అమ్మవారిపేట శివారు ప్రాంతంలోని కాకతీయ మెడిక్లీన్ సర్వీస్లో గంజాయిని దహనం చేశారు.

## 17వ డివిజన్ బొల్లికుంటలో అద్భుతంగా గ్రామసభ

జనవరి 22, ప్రభాతవార్త



వరంగల్ కలెక్టరేట్ :రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలుపరుస్తున్న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు 17వ డివిజన్ బొల్లికుంట లో అద్భుతంగా గ్రామ సభ జరిగింది. డివిజన్ ప్రజలందరి సమక్షంలో ప్రభుత్వ పథకాలై న 1. ఇందిరమ్మ ఇండ్లు 2. కొత్త రేషన్ కార్డులు 3.రైతు భరోసా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఆర్డిఓ, మరియు ఎమ్మార్వో నాగేశ్వర్ రావు లు మాట్లాడారు. పథకాలకు సంబంధించిన దరఖాస్తులు తీసుకోని ప్రజలందరికీ పథకాలు అందె విధంగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. స్పెషల్ ఆఫీసర్ హబ్బీబ్ హుద్దీన్, ఏవో సాగరిక, ఏ ఈ ఓ చంద్రకాంత్, వార్డ్ ఆఫీసర్ కొయ్యడ కృష్ణ, మరియు బిల్ కలెక్టర్ గుండం రాజు, డివిజన్ అధ్యక్షులు పసునూరి వేణుగోపాల్ (సాల్మన్ ), ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఏల్లాపురం భరత్, పసునూరి శ్రవణ్ కుమార్, పోచన శ్రీలత శ్రీనివాస్, బట్టమేకల భరత్, ఆకారపు రామ రవి ఆధ్వర్యంలో గ్రామసభ జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు తాటికాయల క్రిష్టం రాజు, అనుముల నర్సింహ రెడ్డి, వాలుగుల రాజు, వడ్డే కోటేశ్వర్, ఆకుల మధు యాత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సింగరపు రాజేష్, డివిజన్ యూత్ అధ్యక్షులు సిరికొండ సంపత్ డివిజన్ సీనియర్ నాయకులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, గ్రామ ప్రజలు మహిళా తదితరులు పాల్గొన్నారు.

## రసాబసాగా గ్రామ సభలు

నెక్కొండ, జనవరి 22, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమాల్లో నాలుగు పథకాలు అర్హులైన నిరుపేదలకు అందించాలనే లక్ష్యంతో చేపడుతున్న గ్రామ సభలు పలు గ్రామాల్లో రసాబసాగా మారుతున్నాయి. నెక్కొండ మండలంలోని రెడ్లవాడ, నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీతో పాటు మరికొన్ని గ్రామాల్లో బిఆర్ఎస్ కాంగ్రెస్ పలువురు నాయకుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకోవడంతో సభలకు అంతరాయం నెలకొంది. పలువురు అధికారులు వారిని వారించి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఇది నిరంతర ప్రక్రియ అని దశల వారిగా పథకాల అమలు జరుగుతుందని ప్రతి ఒక్క అర్హులైన లబ్ధిదారులకు చేరుకుంటుందన్నారు. పేర్లు రాని, ఇంతకు ముందు దరఖాస్తు చేసుకొని లబ్ధిదారులు కూడా మళ్లీ ఈ సభల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.

## ఒక్క నిమిషం వేచి చూడు పోస్టర్‌ను ఆవిష్కరించిన సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి

నెక్కొండ, జనవరి 22, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన మోతె వరుణ్ నూతనంగా మీనం యూట్యూబ్ చానల్ ద్వారా నెల 24వ తేదిన విడుదల కాబోతున్న ఒక నిమిషం వేచి చూడు అనే పాటకు సంబందించిన పోస్టర్‌ని పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి బుదవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి సందేశం ఇచ్చే విధంగా ఈ యొక్క పాటు ఉంటుందన్నారు. కావున ప్రేక్షకులు అందరు ఈ యొక్క పాటను వీక్షించి ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌దరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజీపి అడ్వకేట్ బండి శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయి, చల్ల కృష్ణ శ్రీపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేయులో ఉన్న సమస్యలు పరిష్కరించాలి

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 22 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ అసోసియేషన్ (కెయుడీఎ) కొత్తగా ఎన్నికైన సభ్యులు బుధవారం ఉపకులపతి ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి కి పుష్పగుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలిసారు. కాకతీయ యూనివర్సిటీలో ఉన్న కొన్ని సమస్యలను ఉపకులపతి ప్రొఫెసర్ ప్రతాపరెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. విసి సమస్యలపై సానుకూలంగా స్పందించి, వీలైనంత త్వరగా సమస్యలన్నిటిని పరిష్కరిస్తారని హామీఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. తీగలప్రేమ్‌సుందర్, డా.వడ్డేపల్లి మధు, డా.సూత్రపుఅనిల్, డా.మద్దిరాల మోహన్‌రెడ్డి, డా.పంతగాని చందర్రావు, డా.నాగన్న, డా.లాపాకసురేష్, డా.పాశం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

నర్సంపేట, జనవరి 22, ప్రభాతవార్త



విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి అన్ని రంగాల్లో రాణించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అర్పిత అన్నారు. బుధవారం గురిజాల జడ్పిహెచ్ఎస్ హైస్కూల్‌లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంగా ఎం.సాహిక, ఎంఈవోగా పి.ఆదిత్య, డీఈవోగా బి.స్పందన వ్యవహించారు. వీరు హుందాగా హావాభావాలను వ్యక్తం చేస్తూ తమ పాత్రలలో లీనమైపోవడాన్ని పలువురు ప్రశంసించారు. అంతేగాక పలువురు చిన్నారులు ఉపాధ్యాయుల వేశాదారణలతో తమ తోటి విద్యార్థులకు బోధన చేసి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, ఎమ్ఎ సాదత్, ఏ.చంద్రకళ, ఎం.నాగరాణి, ఎండిరాయబోస్, వి.రవికుమార్, బి.రవీందర్, బి.రమేష్, ఎం.రాజేష్, సిహెచ్ సంతోష్, జి.రమేష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కుటుంబ క్షేమం కోసమైన హెల్మెట్ ధరించి వాహనం నడపండి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త



మీ కుటుంబం క్షేమం కోసమైన ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనం నడపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ వాహనదారులకు సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకోని రోడ్డు రవాణా శాఖ అధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీకి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా హాజరై ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీని పరిపాలన విభాగం అదనపు డిసిపి రవి పచ్చ జెండా పూపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సి వుంటుందని. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని. హెల్మెట్ ధరించడం అలవాటుగా మార్చుకోవాలని. ద్విచక్ర వాహన ప్రమాదాల్లో అధికంగా తలకు గాయాలు అయి వాహనదారుడు మరణిస్తున్నాడని. ప్రతి వాహన దారుడు క్షేమంగా వారి గమ్య స్థానాలకు చేరుకోవడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని, మీ అధారపడి జీవిస్తున్న మీ కుటుంటుంబ కోసమైన ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించి వాహనం నడపడం అవసరమని తెలియజేసారు. జిల్లా రవాణాశాఖాధికారి పుప్పాల శ్రీనివాస్, అదనపు డిసిపి సురేష్‌కుమార్, ఎసిపిలు సత్యనారయణ, నాగయ్య, ఆర్.ఐలు స్పర్జన్ రాజ్, సతీష్, చంద్రశేకర్‌తో పాటు రోడ్డు రవాణా శాఖ ,పోలీసుశాఖ చెందిన అధికారులు సిబ్బంది పాల్గోన్నారు.

## కేయూ ఇంటర్‌యూనివర్సిటీ మహిళల క్రికెట్ జట్టు ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 22 ప్రభాతవార్త :

ఈనెల 23నుంచి 28వ తేదీల మధ్య మైసూరులోని, మైసూరు యూనివర్సిటీలో జరుగు సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ టోర్నమెంట్‌ల మహిళా టీంను ఎంపిక చేసినట్టు కాకతీయ విశ్వవిద్యాలయ స్పోర్ట్స్‌బోర్డు కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులకు కేయూ ఉపకులపతి ఆచార్య కే ప్రతాప్ రెడ్డి రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అభినందనలు తెలిపారు.

# విద్యార్థుల అడ్మిషన్లపై శ్రద్ధ పెట్టాలి

- విద్యార్థినీల ఆరోగ్యవిషయంలో శ్రద్ధ తీసుకోవాలి
- కె.నిఖిల ఐఏఎస్

**జనగామ టౌన్, జనవరి 22 ప్రభాతవార్త :** కళాశాలలో ఉన్నతమైన క్వాలీఫైడ్ అధ్యాపకులు ఉన్నందున విద్యార్థుల అడ్మీషన్లపై శ్రద్దపెట్టాలని, అలాగే కళాశాలలోని విద్యార్థినీల ఆరోగ్యవిషయంలో మరింత శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కె.నిఖిల ఐఏఎస్ తెలిపారు. బాలికలవసతి గృహాల్లో మహిళా ఐఏఎస్ అధికారులు నిద్రచేయాలని ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో... జనగాంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీకళాశాలను మంగళవారం రాత్రి కె.నిఖిల ఐఏఎస్ సందర్శించారు.ఈ సందర్భంగా కళాశాలలోని ల్యాబ్‌లను, కళాశాల ఆవరణలోని ఆర్నమెంటల్ గార్డెన్, కిచెన్ గార్డెన్, క్లాస్ రూమ్లు, డార్మెటరీలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం విద్యార్థినీలకెరియర్ గురించి, భోజనం, వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు అందిస్తున్న ఎమినిటీస్ సూట్ కేస్, బెడ్డింగ్ మెటీరియల్స్, యూనిఫాం షూస్ స్పోర్ట్స్, డ్రెస్ ట్రాక్, సూట్ బుక్స్, కాస్మెటిక్స్, చార్జెస్, ప్లేట్స్, గ్లాస్‌బౌల్, స్పూన్లను, మెస్, డైనింగ్‌హాల్ నిర్వహణ, మెనూ డిస్లను పరిశీలించి మెనూప్రకారం విద్యార్థులకు చికెన్ మటన్, కోడిగుడ్లు, పండ్లు, స్నాక్స్ ఇస్తున్నారా అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూవారితో ముచ్చటించారు.లైబ్రరీ, ఆర్వోప్లాంట్, స్టోర్‌రూమ్, వెల్నెస్ సెంటర్లను, కెఫిన్ టెక్సి, ఎస్.ఆర్ ఫండింగ్ సహకారంతో కళాశాలకు స్మార్ట్‌బోర్డ్, ప్రొజెక్టర్స్, ఏసీలు కంప్యూటర్ ల్యాబ్ రీనోవేషన్‌లో భాగంగా



30అదనపు కంప్యూటర్లు విద్యార్థులకు స్టడీచేర్లు, టేబుల్స్, ఆర్వోప్లాంట్ ఇతర ఫర్నిచర్ తెప్పించినందుకు గాను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.సంధ్యారాణి ని అభినందించారు. విద్యార్థుల బాత్రూంలను పరిశీలించి విద్యార్థినిల ఆరోగ్య విషయంలో మరింత శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. పిసిఒడి, థైరాయిడ్ వంటి వాటిపై అవగాహన కల్పించాలని, పిల్లల ఆరోగ్యంకోసం యోగ, మెడిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధపెట్టాలని సూచించారు. కళాశాలలో ఇన్ఫ్రాస్ట్రక్చర్, వెల్ క్వాలిఫైడ్, సఫీషియెంట్ ఫ్యాకల్టీ ఉన్నందున విద్యార్థుల అడ్మిషన్స్‌పై శ్రద్ధ పెట్టాలని, విద్యార్థులను టీజీపీఎస్సీ, యూపీఎస్సీ కోసం సిద్ధం చేయాలని కళాశాల అధ్యాపకులకు సూచించి మంగళవారం రాత్రి బస చేసి.. బుధవారం ఉదయం తిరిగి వెళ్లారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి, హాస్టల్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభల్లో కాంగ్రెస్ వర్సెస్.. బీఆర్ఎస్ రసాభాస

కట్కూరు, పోచననపేట గ్రామసభల్లో ఇరుపార్టీల మధ్య వాగ్వాదాలు



**బచ్చన్నపేట, జనవరి 22 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు అర్హులను గుర్తించే ప్రక్రియలో భాగంగా మండలఅధికారులు మంగళవారం నుంచి గ్రామసభలు నిర్వహించారు. కట్కూర్, పోచన్నపేట గ్రామసభలో నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయభరోసా జాబితాలో రాకపోవడంతో అధికారులను నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు అర్హులను గుర్తించే ప్రక్రియలో భాగంగా జిల్లా అధికారులు మంగళవారం నుంచి గ్రామసభలు నిర్వహించారు. అయితే కులగణనలో నమోదు చేసిన వివరాల ఆధారంగా తయారుచేసిన జాబితాలో చాలావరకు అనర్హుల పేర్లు ఉన్నట్లు బిఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. పూర్తి స్థాయిలో జాబితాలోని సమాచారం లబ్ధిదారులకు చేరకపోవడంతో నిరుపేదల పేర్లు ఉన్నాయో లేదోనని ఆందోళన వ్యక్తంచేశారు. ఎందుకైనా మంచిదని పేరున్నా.. లేకున్నా..! కొత్త రేషన్‌కార్డు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకోసం కొత్తగా దరఖాస్తులు సమర్పించారు. మండలఅధికారులు ఇది నిరంతర ప్రక్రియని చెబుతున్నప్పటికీ.. ఈనెల 26నుంచి పథకాలఅమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో ఎక్కడ తమకు ప్రయోజనాలు దక్కవోనని లబ్ధిదారులు సభలకు పరుగు పెట్టారు. గ్రామలపరిధిలో ఎక్కడెక్కడ గ్రామసభలు జరుగుతున్నాయో సమాచారం లేక తహసీల్దార్ కార్యాలయాలను పలువురు ఆశ్రయించారు. గ్రామసభలపై సందేహాలకోసం ఎవరిని సంప్రదించాలో తెలియక గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. కొన్ని మండలాల్లో భారాస పార్టీనాయకులు పనిగట్టుకుని లబ్ధిదారుల ఎంపికలో లోపాలున్నాయని ఆరోపిస్తున్నారని కాంగ్రెస్ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తంచేశారు. దీంతో ఇరుపార్టీల కార్యకర్తల మధ్య వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి. కాగా, స్థానిక అధికారులు వారికి సర్దిచెబుతూ అర్హుల నుంచి అర్జీలు స్వీకరించారు.

## గ్రామసభలో అధికారుల తీరుపై గ్రామస్తుల ఆగ్రహం

- సమస్యను పరిష్కరిస్తామని హామీ

**రఘునాథపల్లి, జనవరి 22 ప్రభాతవార్త :** కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీ పథకాల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు ఈనెల 26నుండి ప్రవేశ పెట్టనున్న నేపథ్యంలో లబ్ధిదారులను ఎంపికలో మార్పులు చేర్పులు ఏమైనాఉంటే సరిచేసేందుకు ప్రభుత్వం గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ఫైనల్ చేయాలనీ ఆదేశించడంతో బుధవారం మండలంలోని జాఫర్‌గూడెం గ్రామంలో అధికారులు గ్రామసభను నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా గ్రామస్తులు ఒక్కసారిగా గ్రామసభను బహిష్కరిస్తున్నామని ఆందోళన చేయడంతో అక్కడ ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. స్థానికులు తెలిపిన వివరల ప్రకారం గ్రామస్తులు ప్రజాపాలన దరఖాస్తులను సుమారు 280మంది అధికారులకు సమర్పించగా, అందులో 60దరఖాస్తులు మాత్రం అధికారులు తప్పిదంవల్ల తిరస్కరణ గురయ్యానని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవో జిల్లా కలెక్టర్‌కు నివేదించినా సమస్య పరిష్కారం కాలేదని అధికారులపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆందోళన గురైన గ్రామస్తులను ఎస్సై నరేష్ యాదవ్, ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాస్ కల్పించుకొని తిరస్కణకు గురైన 60కుటుంబాలకు న్యాయం చేసే విధంగా ప్రత్యేకంగా కలెక్టర్‌ను కలిసి సమస్యను వివరించి పరిష్కరిస్తానని గ్రామస్తులకు హామీఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.




## డ్రగ్స్ రహిత పాలకుర్తిగా కృషిచేస్తా




**పాలకుర్తి, జనవరి 22 ప్రభాతవార్త :** పాలకుర్తి మండలకేంద్రంలో నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో " సే నో టు డ్రగ్స్" సమావేశం, నివారణపై యువజన కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు బుధవారం భారీప్రదర్శన నిర్వహించారు. ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి, వరంగల్ కమిషనరేట్ నార్కోటిక్స్ బ్యూరో డిఎస్పి కె.సైదులు, నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు ధరవత్ రాజేష్‌నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై అధికారులు, పార్టినేతలతో కలిసి గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ పోలీసులు గంజాయి నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రగ్స్‌రహిత పాలకుర్తిగా మార్చడానికి కృషి చేస్తానన్నారు. తమతో పాటు యువత, నాయకులు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. యువత ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని సాధనకు నిరంతరంగా శ్రమించాలన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. యువకులు, విద్యార్థులతో యశస్వినిరెడ్డి ప్రతిజ్ఞ చేయించారు. టీపిసిసి సాంస్కృత విభాగం రాష్ట్రఅధ్యక్షులు చక్రాలరఘు, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు క్రాంతికుమార్, పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి, ఎంఈఓ పోతుగంటి నర్సయ్య, తొర్రూర్ మార్కెట్ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, కొడకండ్ల మండల పార్టీఅధ్యక్షులు ధారవత్ సురేష్‌నాయక్, పాలకుర్తి మార్కెట్ చైర్‌పర్సన్ లావుడ్యా మంజుల భాస్కర్‌నాయక్, పాలకుర్తి మండలయూత్ అధ్యక్షులు మాదాస్‌హరిష్, వివిధ మండలాల యూత్‌అధ్యక్షులు పాల్గొన్నారు.

జనగామ వార్త
జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## ప్రజాపాలన గ్రామసభ

*తరిగొప్పుల, జనవరి 22 ప్రభాతవార్త :*



తరిగొప్పుల మండలంలోని మరియాపురం గ్రామపంచాయతీ ఆవరణలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన ప్రత్యేక గ్రామసభ సమావేశం బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కొత్త రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, ఇందిరమ్మ ఇండ్ల, రైతు భరోసా జాబితాలను చదివి వినిపించారు. ఈసందర్భంగా గ్రామ మాజీసర్పంచ్ బీరెడ్డి జార్జ్ రెడ్డి సభనుద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన నాలుగు పథకాలను ప్రజలకు ఇబ్బంది కలగకుండా, అర్హులైన ప్రతీఒక్కరికి అందేవిధంగా ప్రత్యేక చొరవ చూపించాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండల స్పెషల్‌ఆఫీసర్ రాణాప్రతాప్, క్లస్టర్ ఆఫీసర్ మాలతి, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.అబ్బయ్య, ఏఎస్ఐ రాజయ్య, గ్రామప్రత్యేకాధికారి శశికళ, పంచాయతీ కార్యదర్శి ఆమనగంటి మహేందర్, కొండకుమార్, సంపత్, పాల్సన్, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## లారీడ్రైవర్లు, ఓనర్లకు రోడ్డుభద్రతపై అవగాహన

*జనగామ టౌన్, జనవరి 22 ప్రభాతవార్త :*



జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా రోడ్డుభద్రతపై లారీ యజమానులు, డ్రైవర్లకు అవగాహనకార్యక్రమం నిర్వహించినట్లు జనగామ జిల్లా రవాణా అధికారి జీవి.శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. జనగామ జిల్లాలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా రవానా అధికారి శ్రీనివాస్ లారీడ్రైవర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెలకువళగురించి వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లారీ ఓనర్స్ అసోసియేసన్ నాయకులు, లారీ యజమానులు, డ్రైవర్లు, జిల్లా రవాణా కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ అవార్డు

*పాలకుర్తి, జనవరి 22 ప్రభాతవార్త :*



రాష్ట్రస్థాయి క్రీడల్లో పాలకుర్తి కి చెందిన కార్మెల్ కాన్వెంట్ విద్యార్థులు సత్తాచాటారు. ఈనెల10, 11న మంచిర్యాల జిల్లా గుడిపేటలో నిర్వహించిన 11వ ఇంటర్‌స్కూల్ కార్మెల్ మీట్‌లో కార్మెల్ విద్యాలయం హైస్కూల్ స్పెషల్ ఓవరాల్ ట్రోఫీ, స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ అవార్డును గెలుచుకుంది. సత్తా చాటిన విద్యార్థులను బుధవారం విద్యాలయ ప్రాంగణంలో ప్రధానోపాధ్యాయురాలు లిజ్‌బెత్, వైస్‌ప్రిన్సిపాల్ మెర్లిట్ సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ ట్రైనర్లు శ్రీనివాస్, రాణాప్రతాప్‌తో పాటు తిరుమల్, సంధ్యారాణి, జ్యోత్స్న, జగదాంబ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీపై అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదు

–నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

**నల్లబెల్లి, జనవరి 22, ప్రభాతవార్త** బిఆర్ఎస్ పార్టీపై, నాయకులపై అసత్య ప్రచారాలకు పాల్పడితే సహించేది లేదని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. బుధవారం నల్లబెల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ సభలలో మెజారిటీ స్థాయిలో స్వచ్ఛందంగా నిరసనలు తెలిపారని, నల్లబెల్లి మండల కేంద్రంలో జరిగే గ్రామ సభకు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఎందుకు వచ్చారు. నా రాజకీయ జీవితంలో మొదటిసారిగా చూస్తున్న నా స్వగ్రామంలో దుకాణాలు షాపులు బంద్ చేసి వందలాది మంది పోలీసుల మధ్య గ్రామ సభలు నిర్వహించడం, గత దసరలో కాంగ్రెస్ నాయకులు గొడవలు సృష్టించడం చూశాం, చెన్నారావుపేట మండలం అమీనాబాద్‌లో పత్తినాయక్‌తండాలో జరిగిన గ్రామ సభలో కూడా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పాల్గొని ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా పనిచేశారన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు కూడా శాంతి భద్రతలకు ఆటంకం కలిగించే కుట్రకు పాల్పడ్డారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముందుగా మేలుకొని పోలీసులకు ఫిర్యాదు చేశాం గ్రామ సభలో ప్రజలు, మీడియా ప్రతినిధుల పట్ల ఎమ్మెల్యే ప్రవర్తించిన తీరు కలెక్టర్ కాదు. ఒక




నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రవర్తించిన తీరు ప్రజలు గమనిస్తున్నారు. గ్రామ సభకు మండలలో పోలీసుల నిర్బంధంలో కర్ఫ్యూ వాతావరణం కలిగించి గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సభలలో ప్రజలు పాల్గొనడం ప్రశ్నించడం వారి హక్కు దానిని పోలీసులతో అడ్డుకోవడం ప్రజాస్వామికం ఎన్నికల ముందు మీరు ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారమే మీ హామీలను ప్రజలు అడుగుతున్నారు. 100 రోజులలోనే ఆరు గ్యారంటీలు 420 హామీలు పూర్తి చేస్తామని చెప్పారు. కదా 400 రోజులైనా ఎందుకు జరగడం లేదు. ఎమ్మెల్యే ఎక్కడ పర్యటించిన చుట్టు పోలీసులే సమాన్యులకు ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ లేదన్నారు. నియోజకవర్గంలో వందల కోట్ల నిధులు రద్దు చేసింది మీరు కాదా, లాభం వచ్చే పనులను మళ్లీ టెండర్లు వేశారు. లాభం రాని పనులను రద్దు చేశారు. లాభం మీకు కష్టం నాదన్నారు. 14 నెలల కాలంలో నియోజకవర్గ పరిధిలో మీరు చేసిన అభివృద్ధి ఎంది, మార్పు అంటే నల్లబెల్లి గ్రామ సభ నా, మీ సొంత గ్రామంలో అధికారికంగా చాలా సార్లు గ్రామ సభలో పాల్గొన్నప్పుడు ఇంత పోలీసు బలగాలను చూడలేదు. నా సొంత గ్రామానికి ఎంత అభివృద్ధి జరిగిందో మీ గ్రామానికి కూడా అంతే అభివృద్ధి చేశాను. రైతులకు ఇంకా 49 కోట్ల బోనస్ రావాల్సి ఉంది. గ్రామ సభలు పెద్ద మాయ, స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఇదో స్టంట్ మీ ఆలోచనల ఫలితంగా నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ఇరవై ఎండ్లు వెనక్కి వెళుతుంది. వేలమంది పోలీసులు లేకుంటే తప్ప బయటకు రావా, బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన నిధులతో తప్ప మరే అభివృద్ధి లేదన్నారు. పోలీసులు నాజోలికి వస్తే రాజ్యాంగ పరంగా, చట్ట పరంగా చర్యలు తీసుకుంటా మేము నిజంగా నిరసన తెలుపాలంటే మీరు తట్టుకోగలరా, నల్లబెల్లి గ్రామ సభ ఏ ఉద్దేశంతో ప్రశాంత వాతావరణంలో జరగకుండా అడుగడుగున పోలీసులు నిర్బందం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిఎసిఎస్ ఛైర్మన్ మాజీ ఎంపిపిలు, మండల పార్టీ నాయకులు, క్లస్టర్ బాధ్యులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

–ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**నర్సంపేట, జనవరి 22, ప్రభాతవార్త** పట్టణంలోని అన్ని వార్డులలో అభివృద్ధి పనులు పూర్తి చేసి పట్టణాభివృద్ధికి కృషి చేస్తామని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మున్సిపాలిటిలో చైర్మన్ గుంటి రజిని కిషన్ అధ్యక్షతన సాదారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవడమే ధ్యేయంగా పనిచేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల అమలు కోసం గతంలో దరఖాస్తు చేసుకోని వారు ప్రస్తుతం జరుగుతున్న వార్డు సభలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అదేవిధంగా పట్టణంలో త్రాగునీరు సానిటేషన్ సమస్యలు లేకుండా అధికారులు పనిచేయాలన్నారు. రాభోయే వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని పట్టణంలో నీటి కొరత లేకుండా ప్రజల దాహార్తిని తీర్చాలన్నారు. అన్ని వార్డులలో సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి



ప్రణాళిక బద్దంగా ముందుకు పోతామన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. రెండు రోజుల్లో పాలకవర్గం పదవి కాలం ముగుస్తున్నందున ప్రత్యేకాధికారి పాలన ప్రారంభం అవుతుందని అధికారులు అన్ని వార్డుల్లో సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రాభోయే రోజుల్లో ప్టటణాభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతామన్నారు. ఈ సమావేశంలో అడీషనల్ కలెక్టర్ జీ.సంధ్యారాణి, స్థానిక ఆర్డీవో ఉమారాణి, కమీషనర్ జోనా, ఏఈ రాజేష్, సానిటరి అధికారి నాగరాజు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# లక్ష ఉత్తరాలతో భారత రాజ్యాంగ చైతన్య ఉద్యమం

**నర్సంపేట, జనవరి 22, ప్రభాతవార్త** ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ చైతన్య ఉద్యమాన్ని కొనసాగిస్తూ లక్ష ఉత్తరాలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పంపించడం ద్వారా ప్రజల డిమాండ్స్‌ని తెలియజేస్తున్నామని నర్సంపేట మండల అధ్యక్షుడు సంగాల శివకృష్ణ అన్నారు. ఈ



సందర్భంగా సంగాల శివకృష్ణ మాట్లాడుతూ మన దేశంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న ఈ తరుణంలో ఇప్పటికి కూడా రిపబ్లిక్ డే అంటే భారత రాజ్యాంగ అమలు దినోత్సవం అని రాజ్యాంగంపై ప్రజలకు చైతన్య పరడచంలో ప్రభుత్వాలు విఫల మయ్యాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రిపబ్లిక్ డే రోజున ప్రతి జాతీయ జెండా వందనం వద్ద భారత రాజ్యాంగ పుస్తకాన్ని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పరచాలని, భారత రాజ్యంగ పీఠికను ప్రతిజ్ఞ చేయించాలి. విద్యా సంస్థల్లో తప్పనిసరిగా భారత రాజ్యాంగ పీఠికను ఉద్యమ ప్రార్థన సమయంలో ప్రతిజ్ఞ వర్తింప చేయాలన్నారు. ఈ డిమాండ్స్ నెరవేర్చడం కోసం ప్రత్యేక జీవోను విడుదల చేసి ప్రభుత్వ అధికారులకు ఆదేశాలు జారీ చేసి జనవరి 26నాడు అమలు చేసే విధంగా చూడాలని రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఉత్తరాలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి పంపిస్తూ భారత రాజ్యాంగ చైతన్య ఉద్యమాన్ని ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ నర్సంపేట మండల కన్వీనర్ సంగాల శివకృష్ణ యశ్వంత్ పాల్గొన్నారు.

# పేద విద్యార్థులను ప్రోత్సహించడమే రోటరిక్లబ్ లక్ష్యం

చెన్నారావుపేట, జనవరి 22, ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరిని ప్రోత్సహించడమే రోటరిక్లబ్ లక్ష్యమని వరంగల్ రోటరి క్లబ్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, ఉపాధ్యక్షులు అనంతుల కుమారస్వామి అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 38మంది పదో తరగతి విద్యార్థులకు రోటరి క్లబ్ వారి ఆధ్వర్యంలో స్టడీమెటిరియల్‌ను అందించారు. అలాగే ప్రాథమిక పాఠశాలకు రూ.8వేల విలువైన నాలుగు టేబుల్స్‌ను అందించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రోటరి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్లు, లాప్‌ట్యాబ్‌లను అందించామన్నారు. రానున్న రోజుల్లో విద్యార్థుల సంక్షేమానికి మరింత సహకారం ఇస్తామన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహిస్తామన్నారు. అలాగే పదో తరగతిలో పది జీపీఏ సాధించిన విద్యార్థులకు పారితోషికం అందిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎంలు జయ, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పిన్నింటి బాలాజీరావు, మంచాల రమేష్, వేదప్రకాష్, ఓంప్రకాష్, సంధ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.




# ప్రజాపాలన పథకాలు అర్హులకు అందిస్తాం

దుగ్గొండి, జనవరి 22, ప్రభాతవార్త



అర్హులైన పేదలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ గృహాలు అర్హులను ఎంపిక చేయడానికి నిరంతర ప్రక్రియ కొనసాగు తుందని డిఆర్‌డీవో కౌసల్యదేవి అన్నారు. మండలంలోని గిర్నిబావి, శివాజినగర్ గ్రామాల్లో బుధవారం ప్రజాపాలన గ్రామసభ జరిగింది. ఈ సదర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఆత్మీయ భరోస వలుసలు నివారించడానికి వ్యవసాయ కూలీల కుటుంబాలకు అండగా ఉండేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. జాబితాలో పేర్లు లేవని ఎవరు అధైర్యపడవద్దన్నారు. పథకాలు రాని వారు కలత చెందవద్దన్నారు. రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ప్రతి ఒక్కరికి అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. జాబితాలో పేర్లు లేని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, మండల ప్రత్యేకాధికారి సంగీత లక్ష్మి, ఎంపిడివో డా.అరుందతి, డా.శారద, పిఆర్ఏఈ రఘువంశీ, ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఆర్ఐ రాంబాబు, ఏఈవో వైజయంతి, ఏపీవో శ్రీనివాస్, శరత్‌కుమార్, రాజేందర్, పంచాయతీ కార్యదర్శులు నూనె వేణుప్రసాద్, రజిని తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి పరామర్శ

దుగ్గొండి, జనవరి 22, ప్రభాతవార్త



మండలంలోని మల్లెపల్లి గ్రామంలో బుధవారం దానం విరేందర్‌తల్లి దానం దేవక్క గుండెపోటుతో బుధవారం మృతిచెందారు. మృతురాలి ప్రార్థీవ దేహానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పూలమాల వేసి సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మాజీ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, నర్సంపేట బిఆర్ఎస్ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, నాయకులు పిండి కుమారస్వామి, శంకేషి కమలాకర్, నీలం పైడయ్య, ఊరటి రవి, నగనబోయిన తిరుపతి, ఇట్టబోయిన స్వామి, తోటకూరి రాజు, తోలక నర్సింహారెడ్డి, మేర్గు రాంబాబు, విజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి జిమ్నాస్టిక్‌కు దేశాయిపల్లి విద్యార్థిని ఎంపిక

**దుగ్గొండి, జనవరి 22, ప్రభాతవార్త** జాతీయ స్థాయి జిమ్నాస్టిక్‌కు దేశాయిపల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని కందికొండ దేవకి ఎంపికైనట్లు హనుమకొండ జిల్లా క్రీడల యువజన అధికారి గుగులోతు అశోక్‌కుమార్ తెలిపారు. దుగ్గొండి మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన రెజ్లింగ్ కోచ్ కందికొండ రాజు(చింటు) కుమార్తె దేవకి హనుమకొండ ప్రాంతీయ క్రీడా వసతి గృహంలో శిక్షణ పొంది ఈ నెల 11న హైదరాబాద్‌లోని సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి జిమ్నాస్టిక్స్ పోటీలో అద్భుత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ మేరకు విద్యార్థినిని పలువురు అభినందించారు.

జయశంకర్ వార్త

# పథకాలను ప్రజలకు అందించడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యం

**భూపాలపల్లి ఎమ్మెల్యే**

**గండ్ర సత్యనారాయణ రావు**

*రేగొండ, జనవరి 22 ప్రభాతవార్త :*

ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన నిరుపేదలకు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం మండలంలోని పోచంపల్లి గ్రామంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు అధ్యక్షతన ప్రజా పాలన గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడారు. సంక్షేమ పథకాలు అమలుకు రాష్ట్ర ప్రభుత్వ క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి అర్హులను ఎంపిక చేసేందుకు ప్రజల సమక్షంలో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు నాలుగు పథకాలు కూడా ఈ నెలాఖరి వరకు మీకు అందే విధంగా చూస్తామన్నారు. అదేవిధంగా రేషన్ కార్డు గ్యాస్ కొరకు ఉపయోగపడుతుంది ఉన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు సన్న బియ్యం ప్రతిరేషన్ కార్డు మీద పేదవాళ్లకు ఉగాది నుంచి అందిస్తామని పేర్కొన్నారు. సన్న బియ్యం ప్రతి రేషన్ కార్డు మీద పేద వాళ్లకు ఉగాది నుంచి అందించబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, తహశీల్దార్ శ్వేతారావు, మండల స్పెషల్ అధికారి సునీల్, మండల వ్యవసాయ అధికారి వాసుదేవ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి జ్యోతి రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకయాల నరసయ్య, మాజీ ఎంపీటీసీ కేశిరెడ్డి ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ రమణ రెడ్డి, నాయకులు మోడెం ఉమేష్ గౌడ్, పున్నం రవి, ముల్కనూరి బిక్షపతి, కొలెపాక సాంబయ్య, మైస బిక్షపతి, మేకల బిక్షపతి, పొన్నగంటి బ్రహ్మం, రాస ప్రశాంత్, క్యాతం సదయ్యా, ముద్దమల్ల రవి తది తరులు పాల్గొన్నారు.

# గైర్హాజర్ కార్మికులకు కౌన్సిలింగ్

*కోల్ బెల్ట్, జనవరి 22, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 5 ఇంక్లీన్ లో పనిచేస్తున్న 2024 ఇయర్ లో 101 కన్నా తక్కువ హాజర్లు చేసిన కార్మికుల కు వారి కుటుంబ సభ్యుల సమక్షం లో కౌన్సెలింగ్ ఇచ్చారు. కార్మికులు ఎప్పటికైనా క్రమం తప్పకుండ విధులకు హాజరు అవుతూ డిస్మిస్ కాకుండా చూసుకోవాలి అని క్రమం తప్పకుండ విధులకు హాజరు కానీ కార్మికులు సంస్థ నిబంధనలను ఉల్లంగిస్తే చర్యలు తీసుకునే ఆవకాశం ఉందని హెచ్చరించారు. ఈ కౌన్సెలింగ్ కార్యక్రమం ద్వారా కార్మికులు తమ బాధ్యతను గుర్తించి సంస్థ అభివృద్ధి కి తోడ్పడే ల నడుచుకోవాలి తెలిపారు . ఈ కార్యక్రమంలో గని మేనేజర్ జాకీర్ హుస్సేన్, వెల్ఫేర్ ఆఫీసర్ సందీప్ కుమార్, గుర్తింపు సంఘ పిట్ సెక్రెటరీ దోర్నాల తిరుపతి, ప్రాతినిత్య సంగం పిట్ సెక్రెటరీ చుంచుల గట్టు రాజు, క్లర్క్ రవి పాల్గొన్నారు. 20 మంది కార్మికులు వారి కుటుంబ సభ్యులతో హాజరు కావటం జరిగింది.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

**భూపాలపల్లి డీఎస్పీ ఏ. సంపత్ రావు,**

**జిల్లా రవాణా శాఖ అధికారి సంధాని**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని భూపాలపల్లి డీఎస్పీ ఏ. సంపత్ రావు, జిల్లా రవాణా శాఖ అధికారి మహమ్మద్ సంధానీ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని జిల్లా పోలీసు, రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కాటారం రోడ్డులోని హనుమాన్ టెంపుల్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి, మానవహారం పాటించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు మాట్లాడుతూ దేశంలో రోడ్డు ప్రమాదాల వల్ల ఏటా లక్ష యాభై వేలకు పైగా మరణాలు సంభవిస్తున్నాయని, తగిన జాగ్రత్తలతో రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గించాలని, మర్డర్ కేసుల కంటే రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి సంఖ్య ఎక్కువగా ఉందని అన్నారు. వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. కాబట్టి వాహనం నడిపేట ప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జిల్లా రవాణా అధికారి మహమ్మద్ సంధానీ మాట్లాడుతూ ప్రాణాల కంటే ముఖ్యమయినది ఏది లేదని, రోడ్డు ప్రయాణం చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తప్పక పాటించాలని, మద్యం తాగి వాహనం నడపవద్దని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్థదాయకమని అన్నారు. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంధాని ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్, ఎస్సైలు సుధాకర్, శ్రీనివాస్, శ్రీలత, ఏఎంవిఐ సున్దర్ లాల్, శ్రీనివాస్, శిక్షణ ఎస్సై గీత, నెహ్రూ యువ కేంద్ర ప్రతినిధులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

*చిట్యాల, జనవరి 22 ప్రభాతవార్త :*



అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని తిరుమలాపురం గ్రామంలో ఎంపీడీవో అధ్యక్షతన ప్రజా పాలన గ్రామ సభ బుధవారం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై మాట్లాడారు. జనవరి 26న రేషన్ కార్డులు లేనివారికి రేషన్ కార్డులను అందజేయడం జరుగుతుందని చెప్పారు. భూమిలేని నిరుపేదలకు ఉపాధి హామీ కార్డుల ఆధారంగా రూ నెలకు వెయ్యి రూపాయల చొప్పున ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమంలో భాగంగా 12 వేలు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రైతు భరోసా కింద సాగు భూములు ఉన్న రైతులందరికీ ఎకరాకు రూ 6000 చొప్పున జమ చేయడం జరుగుతుంద ని స్పష్టం చేశారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తుందని పేర్కొ న్నారు. దరఖాస్తులు చేయనివారు మరో రెండు రోజులు అవకాశం ఉన్నందున ప్రజా పాలన సెంటర్ వద్దకు వెళ్లి దరఖాస్తు సమర్పించాలని అన్నారు. అర్హులను గుర్తించేందుకే ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని మిగిలిన నాలుగేళ్లలో అర్హులందరికీ ఇందిరమ్మ గృహాలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. లబ్ధిదారులు ఎవరు ఆధైర్యపడవద్దని చెప్పారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో కాలయాపన చేసి ఒక్క పక్కా గృహం నిర్మించిన పాపాన పోలేదని మండిపడ్డారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. సమావేశంలో నోడల్ అధికారి చిన్నయ్య, తహసిల్దార్ హేమ, ఎంపీ ఓ రామకృష్ణ, ఆర్ఐ రాజు, పంచాయతీ కార్యదర్శి రాజేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీటీసీ

*చిట్యాల, జనవరి 22 ప్రభాతవార్త ;*



మండలంలోని గిద్దె ముత్తారం గ్రామానికి చెందిన మడి పోజు రమణాచారి, సదానందం ల తల్లి కౌసల్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న గిద్దె ముత్తారం ఎంపిటిసి పప్పుల విజయలక్ష్మి సంజీవయ్య, మాజీ ఉపసర్పంచ్ ఆవుల ఐలయ్య లు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వారి వెంట గ్రామ పెద్దలు ఆకుల చేరాలు, పంచిక గట్టయ్య, తదితరులు ఉన్నారు.

# ఓసి త్రీ లోకాపర్ వైర్ దొంగిలించిన ఏడుగురి అరెస్టు

**వివరాలు వెల్లడించిన ఎస్ఐ రేఖ అశోక్**

*గణపురం జనవరి 22 ప్రభాతవార్త*



మండలంలోని పరశురాం పల్లి సమీపంలోని ఓసి త్రీ లో కాపర్ వైర్ దొంగిలించిన ఏడుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు గణపురం ఎస్ఐ రేఖ అశోక్ తెలిపారు. బుధవారం గణపురం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ అశోక్ వివరాలు వెల్లడించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు కి చెందిన ఏడుగురు వ్యక్తులు రౌతు భరత్,పల్లపు నర్సింహా రావు, కల్లూరి కనకయ్య, రౌతు మల్లేశ్వరి, మక్కల రజిత, రౌతు రమాదేవి బోదాసు చిట్టీ లు దొంగతనానికి పాల్పడినట్లు తెలిపారు. ఓసి త్రీ లో దొంగిలించిన కాపర్ వైర్ ను ముక్కలుగా చేసి సంచుల్లో పెట్టుకుని గణపురం బస్టాండుకు చేరుకొని ఇక్కడి నుండి నేరుగా వారి స్వగ్రామానికి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో పక్కా సమాచారంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనానికి పాల్పడ్డట్లు తెలిపారు.వారి వద్ద కాపర్ వైరు లభ్యమైనట్లు ఎస్ఐ వివరించారు. వారి వద్ద రూ.40 వేల విలువచేసే నలభై కిలోల కాపర్ వైరు లభ్యమైనట్లు ఎస్ఐ తెలిపారు. దొంగతనానికి పాల్పడిన ఏడుగురిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# గణతంత్ర భారత్‌జాగ్రత్త భారత్ సెమినార్ పోస్టర్ ఆవిష్కరణ

*భూపాలపల్లి టౌన్, జనవరి 22, ప్రభాతవార్త:*

తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో హైదరాబాదులో ఈనెల 26న నిర్వహించనున్న గణతంత్ర భారత్‌జాగృతి భారత్ సెమినార్ పోస్టర్ ఆవిష్కరణ బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు మాదా హరీష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవిత నాయకత్వంలో హైదరాబాదులో నిర్వహించనున్న గణతంత్ర భారత్ జాగృత భారత్ సెమినార్ విజయవంతం చేయాలని ఆయన కోరారు.. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టీజేఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చీకటి గణేష్, సందీప్ గౌడ్ శివ ప్రసాద్ రెడ్డి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెటింగ్ స్కీమ్‌లపై అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**



మహబూబాబాద్,జనవరి22,ప్రభాతవార్త: మల్టీ లెవల్ మార్కెటింగ్ స్కీమ్‌లతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ ప్రజల సొమ్ము దోచుకునేందుకు సైబర్ నేరగాళ్లు రోజురోజుకి కొత్త పొకడలతో ప్రజల బలహీనతలను పెట్టుబడిగా చేసుకునేందుకు సైబర్ నేరగాళ్లు కొత్త పంథాలను ప్రయోగిస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే మల్టీలెవల్ మార్కెటింగ్ స్కీం, పిరమిడ్, బిట్‌కాయిన్స్, వీక్స్ కాయిన్స్, యూబిట్‌కాయిన్స్, యూరిక్స్ కాయిన్స్ తదితర స్కీముల పేరుతో లింక్ ద్వారా ఫైల్ వస్తుందని దానిని ఇన్‌స్టాల్ చేసుకున్నాక అప్లికేషన్‌లో రిజిస్టర్ అయిన తర్వాత ఒక వాట్సప్ గ్రూపుకు యాడ్ చేస్తారని అంతకుముందు పెట్టిన ఇన్వెస్ట్‌మెంట్, వచ్చిన ప్రాఫిట్‌కు సంబందించిన నకిలీ పత్రాలను గ్రూపులో షేర్ చేయయడంతో వాటిని నమ్మి మొబైల్ వినియోగదారులు ఇన్వెస్ట్ చేయడం జరుగుతుందని చిన్నచిన్న ఇన్వెస్ట్‌లకు లాభాలు వెంటనే ఇస్తారని ఎక్కువమొత్తం పెట్టాక స్పందించరని తెలిపారు. ఇలాంటి నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తొందరపడి బాధలను, నష్టాలను కొనితెచ్చుకోవద్దని జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. మోసపోయిన వారు వెంటనే 1930టోల్‌ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని, దగ్గరల్లోని సమీప పోలీస్ స్టేషన్‌లోనైనా పిర్యాదు చేయాలని సూచించారు. జిల్లాలో జరుగుతున్న సైబర్ నేరాలను జిల్లా సైబర్ సెక్యూరిటి బ్యూరో డిఎస్పి శ్రీనివాస్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ బాధితులు వెంటనే పోలీస్ స్టేషన్‌లో సైబర్ వారియర్స్‌ను కలిసేలా చేసి సంబందిత బ్యాంకు వారితో మాట్లాడి నగదును హోల్డింగ్ చేయించడం, గ్రామాల్లో సైబర్ వారియర్స్ ద్వారా ప్రజలకు అవేర్‌నెస్ కల్పించడం జరుగుతుందని ఎస్పి తెలిపారు.

## తూతూ మంత్రంగా గ్రామసభలు

కురవి,జనవరి22,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన గ్రామసభల సర్వే తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారని సిపిఐ మండల సహాయ కార్యదర్శి బుర్ర సమ్మయ్య బుధవారం గ్రామసభలో అధికారులపై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో అనర్హులకు పెద్దపీట వేసి అసలైన పేదలను విస్మరించారన్నారు. ఆత్మీయ భరోసాలో భర్తపేరుపై భూమి ఉన్నా భార్య పేరు లబ్ధిదారుల జాబితాలో ఉండడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఇలాంటి సర్వేలతో సంక్షేమ పథకాలు అర్హులకు అందకుండా చేయాలనే ప్రభుత్వ ఉద్దేశ్యాన్ని ఎండగట్టారు. దీంతో అధికారులు మళ్ళీ జాబితాను విడుదల చేస్తామని అర్హులైన వారు ధరఖాస్తులు చేసుకోవాలనే దాటవేత దోరణి అవలంభించడాన్ని తీవ్రంగా నిరసించారు.

## మిషన్ భగీరథ నీళ్లు రాక మహిళల ఇక్కట్లు



బయ్యారం,జనవరి22,ప్రభాతవార్త: బయ్యారం మండలకేంద్రంలోని గంగబజార్ కాలనీలో గత వారం రోజులుగా మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యంతో నీళ్లు రాకపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బిందెడు నీళ్లు రాకముందే మిషన్ భగీరథ పంపులు ఆపేస్తున్నారని కాలనీవాసులు వాపోతున్నారు. నీళ్లు సరిగా రావడంలేదని అధికారులను ప్రశ్నిస్తే కనీస స్పందన కూడా లేదని వారు అంటున్నారు. సంక్రాంతి పండగ నుండి నీళ్లు రాకపోవడంతో అష్టకష్టాలు పడుతున్నామని, ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి నీటి కష్టాలు తీర్చాలని కాలనీ ప్రజలు వేడుకుంటున్నారు.

## కొనసాగుతున్న పోలీస్ క్రీడలు

మహబూబాబాద్ అగ్రికల్చర్,జనవరి22,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ నేతృత్వంలో జరుగుతున్న జిల్లా పోలీస్ అన్యూవల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2025 రెండవ రోజు విజయవంతంగా కొనసాగాయి. జిల్లా పోలీసుల మధ్య క్రికెట్, కబడ్డి, వాలీబాల్, లాంగ్‌జంప్, షార్ట్‌పుట్, పరుగుపందెం, చెస్, క్యారమ్స్ క్రీడలు నిర్వహించారు. నేడు ఫైనల్ పోటీలు నిర్వహించి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, విశిష్ట అతిధిగా డిఎఫ్ఓ విశాల్ చేతుల మీదుగా క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు.

## విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించాలి

**-జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి**

మహబూబాబాద్ రూరల్,జనవరి22,ప్రభాతవార్త:




ఆంగ్ల ఉపాధ్యాయులు విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించాలని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎ.రవీందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక ఏకశిల ఏంజెల్స్ స్కూల్‌లో ఎల్టా జిల్లా ప్రధాన కార్యదర్శి బయగాని రామ్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆంగ్ల ఒలంపియాడ్, ఉపన్యాస పోటీల కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ ఆంగ్ల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తప్పకుండా ఆంగ్ల పత్రికలను చదువాలన్నారు. విద్యార్థులు వారి స్థాయిని బట్టి డిక్షనరీలు ఉపయోగించాలన్నారు. టీవీల్లో ఆంగ్ల ప్రొగ్రామ్స్ వీక్షించి ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలన్నారు. పదొవ తరగతిలో విద్యార్థులు ఉత్తీర్ణత అయ్యేలా శిక్షణ ఇవ్వాలన్నారు. అనంతరం పదొవ తరగతి విద్యార్థుల కోసం ఎల్టా తయారుచేసిన ఐపాస్ స్టడీ మెటీరియల్‌ను ఆవిష్కరించారు. పోటీ పరీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, ఏకశిలా ప్రిన్సిపల్ రమేష్‌రెడ్డి, ఎల్టా జిల్లా బాధ్యులు సత్యనారాయణ, సైదులు రెడ్డి, లక్ష్మయ్య, శ్యామలాదేవి, అనిత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులపై నిఘా ఉంచాలి

మహబూబాబాద్ రూరల్,జనవరి22,ప్రభాతవార్త: విద్యార్థుల పట్ల వారి తల్లిదండ్రులు ప్రత్యేక నిఘా ఉంచి వారి కదలికలపై దృష్టి సారించాలని మండలంలోని రెడ్యాల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వెంకన్న సూచించారు. బుధవారం పాఠశాలలో జరిగిన విద్యార్థుల, వారి తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సెలవు రోజుల్లో ఇంటికి వచ్చి ఏం చేస్తున్నారు పాఠశాలలో ఏం చదువుతున్నారు అనే విషయాలపై ప్రత్యేక చోరవ చూపాలన్నారు. వారి బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తే విద్యార్థులు ఉన్నత చదువులు చదివి జీవితంలో స్థిరపడుతారన్నారు. ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



**మహబూబాబాద్ వార్త**

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## ప్రగతిశీల మహిళా సంఘాల విలీన సభను జయప్రదం చేయాలి

బయ్యారం,జనవరి22,ప్రభాతవార్త:



మంచిర్యాలలో ఈ నెల 24న జరిగే ప్రగతిశీల మహిళా సంఘాల విలీన సభను జయప్రదం చేయాలని పిఓడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు పద్మ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని వెంకట్రాంపురంలోని కామ్రేడ్ దొరన్న స్మారక భవన్ ఎదుట సంబందిత గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా నాయకురాలు బొల్లం సోమక్క, కొండ సాయమ్మ, కొక్కు లక్ష్మి, యాస పద్మ, సింగు విజయ, బచ్చలి రత్న, కన్నెబోయిన లత, రావుల వెంకటమ్మ, ఎం.లక్ష్మి, సుజాత, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో దేహదారుఢ్యం పెంపొందుతుంది

మరిపెడ,జనవరి22,ప్రభాతవార్త:



క్రీడలతో క్రీడాకారుల్లో దేహదారుఢ్యం పెరుగుతుందని మహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు నూకల అభినవ్‌రెడ్డి అన్నారు. బుధవారం మరిపెడ జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో నూకల నరేష్‌రెడ్డి జ్ఞాపకార్థం క్రీడలు నిర్వహించగా వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేనన్నారు. ఓడిన వారు గెలుపు కోసం నిరంతరం కృషిచేయాలన్నారు. యువకులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్, అంబరీష, వార్డు కౌన్సిలర్ శ్రీపాల్‌రెడ్డి, కొంపల్లి సురేందర్‌రెడ్డి, గుండగాని వెంకన్న, అలువాల ఉపేందర్, గంధసిరి బిక్షపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**-తహాశీల్దారు దొడ్డారపు సైదులు**

మరిపెడ,జనవరి22,ప్రభాతవార్త:




అర్హులందరు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మరిపెడ తహాశీల్దారు దొడ్డారపు సైదులు అన్నారు. బుధవారం మండలంలోని ఎడ్జెర్ల గ్రామంలో ప్రజాపాలనలో భాగంగా నిర్వహించిన గ్రామసభలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందరిమ్మ ఇండ్లు, రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డుల జారి ప్రక్రియ నిర్వహిస్తుందన్నారు. అర్హులైన లబ్ధిదారులు అందరు ధరఖాస్తు చేసుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హుల జాబితాను గ్రామపంచాయతీ బోర్డుపై ప్రకటించడం జరుగుతుందన్నారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పార్టీలకు అతీతంగా అర్హులను గుర్తించి పథకాలు అందజేస్తామన్నారు. పంచాయతీ కార్యదర్శి లతా ప్రియదర్శిని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదల అభివృద్ధి

## నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నల్లబెల్లి, జనవరి 22, (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదల అభివృద్ధి జరుగనుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. బుధవారం నల్లబెల్లి మండల కేంద్రంలో ప్రజాపాలన గ్రామ సభలలో ముఖ్య అతిథిగా పాల్గొని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న నాలుగు పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులకు అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలనే సదుద్దేశంతో ఈ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 40లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో 6లక్షల రేషన్ కార్డులు కట్ చేసి 40వేల రేషన్ కార్డులు మాత్రమే ఇచ్చారని మన ప్రజా ప్రభుత్వంలో వాళ్ల చేసిన తప్పులు, అప్పులు సరిచేసుకుంటూ అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామని అన్నారు. కొత్త రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడికి ఆరు కిలోల సన్నబియ్యం ఇవ్వబోతున్నామన్నారు. అదేవిధంగా గత సంవత్సర కాలంలో ఉపాధిహామీ పథకంలో 20 రోజులు పని చేసిన భూమి లేని నిరుపేదలందరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా సంవత్సరానికి 12వేల రూపాయలు, ఇందిరమ్మ ఇల్లు ఇస్తామన్నారు. ప్రజా ప్రభుత్వంలో గుట్టలకు కొండలకు రియల్ ఎస్టేట్ వెంచర్లకు కాకుండా సాగు చేసే భూములకు రైతు భరోసా సంవత్సరానికి ఎకరానికి రూ.12వేలు ఇవ్వబోతున్నామన్నారు. మొదటి దశలో సొంత ఇంటి స్థలం కలిగి ఇల్లు లేని నిరుపేదలకు ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామన్నారు. ఈ నాలుగు రోజుల పాటు జరిగే ప్రజా పాలన గ్రామ సభలలో ఇంకా ఎవరైనా కొత్త రేషన్ కార్డుకి, ఇందిరమ్మ ఇండ్లకి దరఖాస్తు పెట్టుకుంటే వాటిని కూడా పరిశీలించి మంజూరి చేస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగుతాయని, ఈ జనవరి 26న కొంత మందికి మిగతా వారికి దశలవారిగా ఈ కార్యక్రమాన్ని అమలు చేయబోతున్నామని, ఎలక్షన్ ముందు మాట ఇచ్చినట్లు రెండు లక్షల వరకు రుణమాఫిని 22 కోట్లతో చేశామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అర్హులందరికి అందిస్తున్నామని, మహిళల ఉచిత ప్రయాణానికి ఆర్టీసికి ప్రతి నెల 300 కోట్లు కడుతున్నామని, గ్యాస్ సిలిండర్ 500కే ఇస్తున్నామన్నారు. ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ ఆశీస్సులతో ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చడానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## మిలటరీ వ్యూహాలలో కంప్యూటర్ టెక్నాలజీ ప్రధానభూమిక వహిస్తుంది

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 22 (ప్రభాతవార్త) :



మిలిటరీవ్యూహాలలో కంప్యూటర్ టెక్నాలజీ ప్రధాన భూమిక వహిస్తుంది" అని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు, విశ్వవిద్యాలయ కంప్యూటర్ సైన్సు విభాగ ఆధ్వర్యంలో, విభాగ అధిపతి డాక్టర్ ఆర్.రమ అధ్యక్షతన విభాగ సెమినార్‌హాల్‌లో ఈనెల 22వ తేదీ నుంచి నిర్వహిస్తున్న "టు వీక్ ఇన్టెన్సివ్ ప్రోగ్రాం ఫ్రం ఎక్సెల్ టు పవర్ బిఐ ఫర్ ఎన్‌సీసీ జవాన్స్" ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగాపాల్గొని ప్రారంభ సమావేశంలో ఎన్.సి.సి జవాన్‌లతో మాట్లాడారు, రెండవ ప్రపంచ యుద్ధం తరువాత టెక్నాలజీ పరమంగా విస్తృత మార్పులు చోటు చేసుకున్నాయి అన్నారు. విభాగ అధిపతి డాక్టర్ బి.రమ మాట్లాడుతూ ప్రతీరోజు ఉదయం రెండు గంటల థియరీ, సాయంత్రం రెండు గంటల ప్రాక్టికల్ శిక్షణ కృత్రిమమేధా, ఎక్సెల్, పవర్ బి.ఐ., డేటా అనాలసిస్‌లపై శిక్షణ ఇవ్వనునట్లు తెలిపారు, ఎన్.సి.సి. కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సెంథిల్ రామదురై మాట్లాడుతూ శిక్షణ ద్వార సామర్థ్యాల పెంపు, వాల్యూఅడిషన్ జరుగుతుందని తెలిపారు. కాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్, డాక్టర్ మంజుల మాట్లాడారు. ఈ కార్యక్రమం ఎన్.సి.సి. లెఫ్టినెంట్ కల్నల్ రవి సునేహార్, డాక్టర్ డి.రమేష్, డాక్టర్ నీలిమా, ఒప్పంద అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు, సభ ప్రారంభంలో జ్యోతి ప్రజ్వలన అతిథులు చేశారు.

# లక్ష్యాలను పూర్తి చేసి ఆదర్శంగా నిలువాలి

## -పీడీ కౌసల్యదేవి

చెన్నారావుపేట, జనవరి 22, (ప్రభాతవార్త)

గ్రామైక్య మండల సమాఖ్యలో తమకు నిర్దేశించినటువంటి లక్ష్యాలను ఆర్థిక సంవత్సరం పూర్తికాక ముందే జనవరిలోనే పూర్తి చేసి ఆదర్శంగా నిలువాలని డీఆర్‌డీవో పీడీ కౌసల్యదేవి అన్నారు. చెన్నారావుపేటలో బుధవారం నెక్కొండ, చెన్నారావుపేట గ్రామ సంఘాల వీవోఏల సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పీడీ వీవోఏల వారిగా క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సిబ్బంది జవాబుదారితనంతో ఆదర్శంగా పనిచేయాలన్నారు. ఆర్థికాభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలువాలన్నారు. సిబ్బంది సమన్వయంతో పనిచేస్తేనే లక్ష్యాలు పూర్తి అవుతాయన్నారు. అలాగే 14 నుండి 18 సంవత్సరాల బాలికల కోసం స్నేహ సంఘాలను బలోపేతం చేయాలన్నారు. కాగా జిల్లాలోనే చెన్నారావుపేట మండల ప్రాజెక్టుకు ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొల్పడం అన్ని అంశాలలో ముందునిలువడం పట్ల సంతోషం వ్యక్తం చేసి వారిని అభినందించారు. అలాగే చెన్నారావుపేట మండల సమాఖ్యలో రోలింగ్ ట్రోఫిని కైవసం చేసుకోవడం పట్ల సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీవాణి, రెండు మండలాల సమాఖ్య అధ్యక్షులు హైమ, లావణ్య, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ దయాకర్, అనిత, స్త్రీనిధి ఆర్ఎం సైదయ్య, జిల్లా ఏపీఎంలు ప్రేమ్‌రాజ్, సుధాకర్, రెండు మండలాల ఏపీఎంలు శ్రీనివాస్, ఈశ్వర్‌తో పాటు సీసీలు వోవోఏలు తదితరులు పాల్గొన్నారు.




## అక్రమ కట్టడాలను నిలిపివేయాలి

నర్సంపేట, జనవరి 22, (ప్రభాతవార్త)



మండలంలోని రాజుపేట గ్రామ పంచాయతీ పరిధిలో ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్‌వాసునాయక్ నర్సంపేట ఆర్డీవో కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట మండలంలోని ఏజెన్సీ గ్రామమైన రాజుపేట శివారు భూమిలో గిరిజనేతరులు ఏజెన్సీ చట్టాలను అనగా 1/70, పిసా చట్టం నిబంధనలను తుంగలో తొక్కి అక్రమంగా యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు వెంచర్లు కమర్షియల్ బిల్డింగులు, ఇటుకపట్టీలు నిర్మాణాలు చేపడుతున్నారు. ఏజెన్సీ చట్టంలో ఏజెన్సీ భూములపై సర్వ హక్కులు గిరిజనులకే ఉంటుంది కాని రాజుపేట ఏజెన్సీ గ్రామంలో ప్రభుత్వ అధికారులు నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమంగా ఇంటి నిర్మాణాలు ఇటుక బట్టీలు వెంచర్లకు పరిమిషన్లను ఇస్తున్నారని ఇది చట్టానికి వ్యతిరేకమని తక్షణమే గిరిజనేతరుల నిర్మాణం చేసినటువంటి కమర్షియల్ బిల్డింగులను, ఇటుకబట్టీల నిర్వాహణను నిలిపివేయాలని వారు కోరారు.

# ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

చెన్నారావుపేట, జనవరి 22, (ప్రభాతవార్త)

మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో బాధిత కుటుంబానికి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఆర్థిక సహాయం అందించారు. గ్రామానికి ముత్యం రాజయ్య, ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమవంతు సహాయంగా వారి కుటుంబానికి ఆరు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల పెద్దలు, ముత్యం యాకయ్య, పెద్దమ్మల రాజేందర్, మత్స్యశాఖ అధ్యక్షుడు బోనగిరి స్వామి, బోనగిరి సారయ్య, ఈర్ల శ్రీను, తూటి చిన్న శ్రీను, వీరన్న, పెద్దమ్మల సతీష్, పెద్దమ్మల వీరన్న, ముత్యం రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో పరామర్శించి గ్రామ పార్టీ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందించారు. వీరి వెంట గ్రామ పార్టీ అధ్యక్షుడు పులిచేరు రాజేందర్, తూటి రమేష్, బానోతు వీరన్న, ముత్యం భద్రయ్య, తదితరులు ఉన్నారు.



## పలు గ్రామాలలో కొనసాగిన గ్రామ సభలు

చెన్నారావుపేట, జనవరి 22, (ప్రభాతవార్త)

మండలంలోని పలు గ్రామాలలో అధికారులు బుధవారం గ్రామ సభలు కొనసాగించారు. ప్రభుత్వం చేపడుతున్న నాలుగు సంక్షేమ పథకాల్లో లబ్దిదారుల ఎంపికపై చేపట్టిన గ్రామ సభల్లో భాగంగా రెండో రోజు మండలంలోని అమీనాబాద్, ఎల్లాయిగూడెం, బోజర్వు, జోజిపేట నారాయణతండా, కందిగడ్డతండా, తోపనగడ్డతండాల్లో గ్రామ సభలు ప్రశాంతంగా కొనసాగాయి. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ మాట్లాడుతూ ప్రజలంతా సమన్వయం పాటించాలన్నారు. ఇదంత నిరంతర ప్రక్రియ అన్నారు. అర్హులై ఉండి జాబితాలో పేరు రాని వారు తిరిగి మరోసారి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అర్హులైన ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. తహసీల్దార్ ఫణికుమార్, ఎంపిడివో శ్రీనివాణితో తదితరులున్నారు.

## గూడూరు వార్త
గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

# మధ్యాహ్నభోజన కార్మికుల వేతనాలు పెంచాలి

*కేసముద్రం, జనవరి 22, ప్రభాతవార్త*

మధ్యాహ్న భోజన కార్మికులకు చెల్లించే వేతనాలను ప్రభుత్వం వెంటనే హెచ్చింపు చేయాలని సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజ్ డిమాండ్ చేసారు. మండలంలోని వివిధ పాఠశాలలను బుధవారం సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన కార్మికులకు స్వల్ప వేతనాలు చెల్లిస్తూ శ్రమదోపిడి చేస్తున్నారని ఆరోపించారు. కొన్ని పాఠశాలల్లో వంట గదులు లేక ఆరుబయట వంట చేస్తూ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సకాలంలో చెల్లింపులు లేక బయట అప్పులు తెచ్చి కార్మికులు విద్యార్థులకు భోజనం వండి పెడుతున్నారన్నారు. కార్మికులకు నెలకు రూ.10వేలు వేతనం ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి సంవత్సరం గడుస్తున్న అది ఇంకా ఆచరణకు నోచుకోలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మధ్యాహ్నభోజన కార్మికులకు వేతనాలు పెంచి, నెలనెలా వారి బిల్లులు



క్రమం తప్పకుండా చెల్లించాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో కొమ్మాలు, నళిని, రమ, యాదమ్మ, ఐలమ్మ, శోభ, శ్రీలత పాల్గొన్నారు.

## బోడగుట్టతండాలో వైద్య శిబిరం

*కేసముద్రం, జనవరి 22, ప్రభాతవార్త*



మండలంలోని పీక్లాతండా శివారు బోడగుట్టతండాలో బుధవారం ఆర్‌బిఎస్‌కె ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వ్యాధులకు సంబంధించి పరీక్షలు నిర్వహించారు. సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. చికిత్సలు అవసరమైన వారిని గుర్తించి కేసముద్రం పిహెచ్‌సి, మహబూబాబాద్ డైక్ సెంటర్‌కు వైద్యం కోసం తరలించారు. ఈ శిబిరంలో వైద్యులు కందఉుల శివరాం, డొంక సుభాషిణి, పార్మసిస్టు సునిల్, సిబ్బంది సుమలత, హెచ్ఎం డి వెంకట్రాంనరసయ్య, గనె యాదగిరి, నీల పాల్గొన్నారు.

## గొర్రెల పెంపకంపై శిక్షణ


*గూడూరు, జనవరి 22, ప్రభాతవార్త*



గిరిజన ఉపప్రణాళిక కింద మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యంలో గొర్రెలు, మేకల పెంపకంపై గూడూరులో ఏర్పాటు చేసిన మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక రైతువేదిక భవనంలో నిర్వహించిన శిబిరంలో పలువురు అధికారులు శిక్షణ గురించి వివరించారు. మేకలు, గొర్రెల పెంపకం, పుట్టిన పిల్లల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. మండలంలోని ఊట్ల, దామరవంచ, చకృతండా తదితర గ్రామాలకు చెందిన రైతులు ఈ శిబిరానికి హాజరయ్యారు. ప్రారంభ కార్యక్రమంలో కెవికె కోఆర్డినేటర్ ఎస్ భారతి, వెటర్నరీ ఎడి భాను, శాస్త్రవేత్తలు జె సాయికిరణ్, రాంబాబు పాల్గొన్నారు.

## గంగారం లో మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

*గంగారం జనవరి 22ప్రబతవార్త*



గంగారం మండలం లోని చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు మెగా క్రికెట్ క్రిడోత్స వాలను మడగుడా ఆశ్రమ పాఠశాల ప్రదోనోపాధ్యాయులు రామూర్తి, తుడుండెబ్బ రాష్ట్ర కార్యదర్శి బూర్క యాదగిరి కలిసి రెపల్లెవాడలో జరిగే క్రీడలను బుధవారం ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ నెల 22 నుండి 5 మండల క్రీడాకారులు, గంగారం, కొత్తగూడా, గూడూరు, బయ ్యార ం, గుండాల, ఆహ్వానిత గ్రామాలు మామిడిగ ాడెం, జగ్గన్నగూడెం, రొంపెడు, క్రీడాకారులు పాల్గొని చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడోత్సలను విజయవంతం చేయాలని వారు అన్నారు, మొదటి బహుమతి, 25016, రెపల్లెవాడ ఉద్యోగులు, రెండవ బహుమతి, 15016, శ్రీ చైతన్య యూత్ క్లబ్, మూడవ బహుమతి, 10016, మోకాళ్ళ అశోక్, నాల్గోవ బహుమతి, 6016, ఏస్ భిక్షపతి, లు గెలుపొందిన విజేతలకు అందజేస్తారని శ్రీ చైతన్య యూత్ క్లబ్ వారు తెలియజేసారు ఈ కార్య క్రమంలో, గ్రామస్థులు, క్రీడ కారులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# అర్హులకు అన్యాయం జరిగితే సహించేది లేదు

### భాధ్యులైన అధికారులు వాసాలు లెక్కించాలి

### ఎమ్మెల్యే మురళీనాయక్ సీరియస్ వార్నింగ్

*గూడూరు, జనవరి 22, ప్రభాతవార్త*



ప్రభుత్వ పథకాలలో లబ్ది కల్పించే విషయంలో అర్హులైన పేదలకు అన్యాయం జరిగితే అందుకు భాధ్యులైన అధికారులను ఉపేక్షించేది లేదని, నిర్మొహమాటంగా ఇంటికి పంపించడమే ఉంటుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ ఘాటు వ్యాఖ్యలు చేసారు. మండలంలో కొనసాగుతున్న ప్రజాపాలన గ్రామసభల్లో భాగంగా బుధవారం మండలంలోని గాజులగట్టు, ఎర్రకుంటతండా గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. తొలుత గాజులగట్టు గ్రామసభకు ఎమ్మెల్యే హాజరు కాగా సభ ప్రారంభించిన అధికారులు ఇందిరమ్మ ఆత్మభరోసా పథకంలో లబ్దిదారుల జాబితా చదివి వినిపించిన క్రమంలో గ్రామస్తులు కొందరు జాబితాపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసారు. చాలా వరకు అర్హులైన వారి పేర్లే లేవని, సర్వే సక్రమంగా జరగలేదని ఆరోపించిన నేపథ్యంలో వేదికపై ఉన్న ఎమ్మెల్యే వెంటనే స్పందించారు. ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వారిని శాంత పరచి తన ప్రసంగం ప్రారంభించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మభరోసా, రైతు భరోసా పథకాలతో పాటు రేషన్‌కార్డుల జారీ ప్రక్రియను చేపట్టిందని, ఇందుకు సంబంధించి ప్రజాపాలన తొలి గ్రామసభల్లో అందిన ధరఖాస్తుల ఆధారంగా రూపొందించిన జాబితాల్లో ఉన్నవారి స్థితిగతుల గురించి, వాస్తవ పరిస్థితుల గురించి సర్వే చేయడం జరిగిందని అన్నారు. కొంతమంది అధికారులు ప్రదర్శించిన నిర్లక్ష్యం కారణంగా సర్వే సమయంలో పొరపాట్లు జరిగాయని, చాల చోట్ల అనర్హుల పేర్లు జాబితాల్లోకి చేరాయని అన్నారు. అధికారులు, ఉద్యోగులు గత బిఆర్ఎస్ పాలనలో పని చేసినట్లుగా చేస్తే సహించేది లేదన్నారు. ప్రజాప్రభుత్వంలో ప్రజలకు న్యాయం జరిగి తీరుతుందన్నారు. ప్రజాపాలన, కులుగణన సర్వేల ఆధారంగా 50శాతం లబ్దిదారులకు కూడా లాభం జరిగినట్లుగా కనిపించడం లేదన్నారు. దీనిపై ప్రభుత్వ ధృష్టికి తీసుకుపోగా లబ్దిదారుల ఎంపికను నిరంతర ప్రక్రియగా చేపడుతున్నదన్నారు. అనర్హులను పథకాలకు ఎంపిక చేస్తే సంబంధిత పంచాయతి కార్యదర్శులు, ప్రత్యేకాధికారులపై చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే సహించేది లేదన్నారు. గ్రామస్తులు కూడా ప్రభుత్వ పథకాల్లో లబ్ది పొందేందుకు అధికారులకు సహకరించాలన్నారు. సంయమనం పాటించి ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. అనర్హుల పేర్లను జాబితాల నుండి అధికారులే తొలిగించాలన్నారు. అనంతరం మండలంలోని ఎర్రకుంటతండాలో జరిగిన గ్రామసభలో కూడా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ గ్రామసభల్లో మార్కెట్ వైస్‌చైర్మన్ నరేష్‌రెడ్డి, ఎంపిడిఓ వీరస్వామి, తహసిల్దార్ శ్వేతలతో పాటు వారి బృందాల్లోని అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన...

ఎమ్మెల్యే మురళీనాయక్ మండలంలో పర్యటించిన సందర్భంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు. గాజులగట్టు శివారు పాటిమీదిగూడెం సబ్‌సెంటర్ భవన కాంపౌండ్‌వాల్ నిర్మాణ పనులకు, వెంగంపేట గ్రామంలో గ్రామపంచాయతి భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేసారు. అదేవిధంగా ఎర్రకుంటతండాలో సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లుతో పాటు బీరం శ్రీపాల్‌రెడ్డి, ఎం ప్రదీప్‌రెడ్డి, వాంకుడోతు కొమ్మాలు, బొల్లికొండ మధు, స్వామి తదితర నాయకులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని మదనాపురం మాజీ సర్పంచ్ శకృనాయక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఎమ్మెల్యే మురళీనాయక్ స్థానిక నాయకులతో కలిసి ఆయనను పరామర్శించారు.

## షెడ్యూల్ ఏరియా నిబంధనల ప్రకారం మాత్రమే ప్రభుత్వ పథకాల ఎంపిక జరగాలి

: *తుడుం దెబ్బ కొత్తగూడ జనవరి 22 ప్రభాతవార్త*

షెడ్యూల్ ఏరియా నిబంధనల ప్రకారం మాత్రమే ప్రభుత్వ పథకాల ఎంపిక జరగాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ మండల అధ్యక్షుడు పూనేం సందీప్ కుమార్ అధ్యక్షతన మండల కేంద్రంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సువర్ణ పాక వెంకట రత్నం పాల్గొని మాట్లాడుతూ ఆదివాసీల అబివృద్ధి కోసం వారి సాంస్కృతి సాంప్రదాయాలకు ,హక్కులు ,చట్టాలకు ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నందున భారత రాజ్యాంగం ఆదివాసులకు ప్రత్యేకమైన గుర్తింపు ఇవ్వడం జరిగిందన్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల అభివృద్ధి కోసం 1976 సంవత్సరంలో దేబర్ కమిషన్ సూచించిన విధంగా ఏర్పడిన సంస్థలే ఐటిడిఎలు వీటికి స్వయం ప్రతి పత్తి అధికారాలు ప్రత్యేక నిధులు విధి విధానాలతో ఈ భూ భాగంలో జీవో 57 ప్రకారం సింగిల్ లైన్ అడ్మిన్ స్ట్రేషన్ అమలులో ఉంటుంది. 1/59 చట్టం ప్రకారం గిరిజనుల భూములను గిరిజనేతరులు కొనడానికి వీలులేదని నిషేధించడం జరిగిందన్నారు. 1/70 చట్టం ప్రకారం గిరిజనేతరుల భూమిని కూడా గిరిజనేతరులు కొనడానికి వీలులేదని నిషేధించడం జరిగిందన్నారు. పేసా చట్టం ప్రకారం ఆదివాసీల అభివృద్ధి కోసం పేసా గ్రామ సభల తీర్మాణం ప్రకారమే అభివృద్ధి జరగాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ,రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లు, పథకాల అమలులో 5 వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఆదివాసీ చట్టాలను పరిగణనలోకి తీసుకోని నిరుపేదలైన ఆదివాసీలను ఎంపిక చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం మన్నారు. ప్రభుత్వం పేసా గ్రామ సభల స్థానం లో జనరల్ గ్రామ సభలు నిర్వహించి ఏజెన్సీ లో ఆదివాసీల హక్కులను , చట్టాలను , కలరస్తూ ఆదివాసీలను మోసం చేస్తుంది. భారత రాజ్యాంగం ఆదివాసీల కోసం ఏజెన్సీ ప్రాంతంలో పొందు పరిచిన చట్టాలను గౌరవించి అర్హులైన ఆదివాసీలను ప్రభుత్వ పథకాలకు ఎంపిక చేయాలని “ ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ డిమాండ్ చేస్తుంది. ఆదివాసీ హక్కులు , చట్టాలను విఘాతం కలిగించే విధంగా ప్రభుత్వ అధికారులు వ్యవహరిస్తే తుడుందెబ్బ చూస్తూ ఉరుకోదని హెచ్చరించారు. కార్య క్రమంలో సువర్ణ పాక వెంకట రత్నం ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు , వట్టం శ్రీను బాబు తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు, ఇర్ప రవి మండల మాజీ అధ్యక్షుడు తుడుం దెబ్బ , పూనేం సందీప్ కుమార్ తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు కొత్తగూడ , సిద్దబోయిన కిషోర్ ఆదివాసీ నిరుద్యోగ జాక్ ఉమ్మడి మండల అధ్యక్షుడు , ఈసం శ్రీ రాములు , కుంజ సమ్మయ్య , మద్దెల సారయ్య తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా చదవాలి



### శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి

**ప్రభాతవార్త,వరంగల్ కలెక్టరేట్ :**

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి 100కు 100 మార్కులు సాధించాలని ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి అన్నారు. బుధవారం వరంగల్ నగరంలోని నాని గార్డెన్ లో వరంగల్ వడుప్స ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓరియంటేషన్( సాఫల్య 20 25) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థులను ఉద్దేశించి చిన్న జీయర్ స్వామి మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత ఆశయాలతో ఉన్నత చదువులు చదవాలని విలువలతో కూడిన చదువులు చదవాలని సూచించారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా చదవాలన్నారు..విద్యార్థుల తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలన్నారు. ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో పట్టుదలతో చదువుతూ సెల్ ఫోన్ లాంటి వాటికి ఎక్కువ సమయాన్ని ఇచ్చి సమయం వృథా చేయకుండా శ్రద్ధ ఉంచాలన్నారు. రాష్ట్ర ముఖ్య సలహాదారు ప్రజ్ఞా వికాస్ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ ప్రజ్ఞా వికాస్ తరఫున రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి ఓరియంటేషన్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తస్మా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆడెపు శ్యామ్, నడివెల్లి వెంకటేశ్వరరావు, వడుప్స జిల్లా అధ్యక్షులు అంకటి వీరస్వామి, ప్రధాన కార్యదర్శి బిల్లా రవి, కోశాధికారి ఠాగూర్ జ్ఞానేశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సతీష్, ట్రస్మ ప్రతినిధులు కోడం శ్రీధర్, చక్రపాణి, రాజు, కిరణ్, వెంకట్ రామ్, వరంగల్ జోన్ అధ్యక్షులు కూచన క్రాంతి కుమార్, జోన్ ప్రతినిధులు దాసి సతీష్ మూర్తి, గోపు ప్రవీణ్, శ్రీనివాస్, మోహన్, రవి, వెంకటేశ్వర్లు, శరత్ బాబు వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, వికాస తరంగిణి ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాటు చేయాలి..

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై బుధవారం అన్ని శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ శాఖల ద్వారా స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు, అధికారులకు ప్రశంసా పత్రాలు అందించడానికి 23వ తేదీ వరకు జాబితా ఇవ్వాలని సూచించారు. వేడుకలకు సంబంధించి ప్రోటోకాల్ పాటిస్తూ అతిథులు కూర్చోడానికి అనువుగా షామియానాలు, కుర్చీలు ఏర్పాటు చేయాలని, స్టేజ్ ఏర్పాట్లు, త్రాగునీటి సరఫరా, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లను సంబంధిత శాఖ అధికారులు అంబేద్కర్ స్టేడియం లో పకడ్బందీగా నిర్వహించాలని, జిల్లా ప్రగతి సందేశమును తయారు చేయాలని, స్టాళ్లను ఏర్పాటు చేయాలని అధకారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులతో దేశభక్తి గీతాలపై నృత్య ప్రదర్శనలు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల చే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని డిపిఆర్వో ను, డీఈఓను కలెక్టర్ ఆదేశించారు. వేడుకల సందర్భంగా అంబులెన్సులు, అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉంచాలని అన్నారు. మైదానంలో పారిశుద్ధ్య.కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిపిఆర్వో శ్రీనివాస్, డీఈఓ రాజేందర్ మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఖాజా మొయినుద్దీన్, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సభల్లో ప్రతీ అంశం ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామ/ వార్డుసభల్లో చర్చించే ప్రతీ అంశాన్ని ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలని అలాగే సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. బుధవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆర్డీవోలు, ఎస్డీసీలు, మండలప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, తహసీల్దార్‌లు, అన్నిమండల, వార్డుస్థాయి క్లస్టర్ అధికారులతో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన గ్రామ/వార్డు సభల నిర్వహణ ప్రక్రియపై జూమ్ మీట్ (టెలీ కాన్ఫరెన్స్) ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26న రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి విశేషమైన నాలుగు సంక్షేమ పథకాలను అమలు చేయనున్న నేపథ్యంలో క్షేత్రస్థాయి సర్వేలో సేకరించిన ప్రకారం లబ్ధిదారుల ముసాయిదా జాబితాను చదివి, వినిపించడం జరుగుతుందని, ఇది తుదిజాబితా కాదని, కేవలం ముసాయిదా నివేదిక మాత్రమేనని అర్హులు గ్రహించాలన్నారు. ఈ లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతరం కొనసాగుతుందని, అనవసరమైన ఆందోళన చెందవద్దని, ఇంకా ఎవరైనా పేర్లు లేనివారు ఉంటే ఈ గ్రామ/వార్డు సభల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, ఒకవేళ ఎవరైనా ఈ గ్రామ/వార్డు సభలకు హాజరు కాలేకపోతే ఎంపిడిఓ కార్యాలయంలోనూ దరఖాస్తులను సమర్పించవచ్చనే పూర్తి వివరాలతో ప్రజలకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సభలను మరింత అంకితభావంతో నిర్వహిస్తూ ఈ నాలుగు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విజయవంతంగా



తీసుకెళ్ళాలని, సమస్యాత్మక గ్రామాలు/వార్డుల్లో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రామ సభలకు హాజరయ్యే ప్రజలకు మౌలిక వసతులను కల్పించాలని, గ్రామ/వార్డు స్థాయిలో సమయానుగుణంగా జరిగేలా చూడాలన్నారు. ఈ సభలను ప్రారంభించే ముందు ఖచ్చితంగా ప్రభుత్వం జారీ చేసిన సందేశాన్ని చదివి, వినిపించాలని తెలిపారు. హెల్ప్ డెస్కుల ద్వారా కొత్త దరఖాస్తులను, సర్వే పరిశీలన అభ్యంతరాలను స్వీకరించాలని వెల్లడించారు. రైతు భరోసా సర్వే అర్హుల ముసాయిదా జాబితా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా జాబితా, రేషన్ కార్డులకు సంబంధించి ప్రజాపాలన దరఖాస్తుల జాబితా, మీసేవా దరఖాస్తుల జాబితా, సర్వే పరిశీలనలో లబ్ధిదారుల ముసాయిదా జాబితా, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఇంటి స్థలం ఉన్న వారి జాబితా, ఇంటి స్థలం లేని వారి రెండు జాబితాలను ఈ సభలలో ప్రదర్శించాలని, చదివి వినిపించాలని, ఏ ఒక్క జాబితాలో కూడా తప్పులకు తావులేకుండా సరిచూసుకోవాలన్నారు. ఈ జూమ్ మీట్ సమీక్షలో జెడ్పీ సీఈవో మాధురీ షా, జనగామ ఆర్డీవో గోపీరామ్, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవో వెంకన్న, యూనిట్ 1, 2ల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, డిప్యూటీ సీఈఓ సరిత, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ వసంత, డీపీఓ స్వరూప, డీసీఎస్ఓ సరస్వతి, డీఏఓ రామారావు నాయక్, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, క్లస్టర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలు నడిరోడ్డుపై ఆటో డ్రైవర్ హత్య

మొదటిపేజీ తరువాయి

ఈ విషయంలో రాజ్ కుమార్, వెంకటేశ్వర్లకు మధ్య మాట మాట పెరిగి హనుమకొండ అదాలత్ సెంటర్ డీ మార్టు సమీపంలో రాజ్ కుమార్ ను ఏనుగు వెంకటేశ్వర్లు కత్తితో పొడిచి చంపాడు. అందరూ చూస్తుండగానే కత్తిపోట్లకు గురైన ఆటో డ్రైవర్ రాజ్ కుమార్ మృతి చెందడంతో నిందితుడు వెంకటేశ్వర్లను అక్కడే చితక బాదారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న సుబేదారి పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. కాగా మృత దేహాన్ని పోలీసులు పోస్ట్ మార్టం నిమిత్తం వరంగల్ ఎంజీఎం కు తరలించారు. కేసు నమోదు చేసుకున్న సుబేదారి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# జిల్లాలో రసాభసగా గ్రామసభలు..!

## వడ్లకొండలో ఇరుపార్టీల నాయకుల మధ్య ఘర్షణ.. గ్రామంలో ఉద్రిక్తత

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ జిల్లాలోని పలు మండలాలు, గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల దరఖాస్తులకోసం బుధవారం ఏర్పాటుచేసిన గ్రామసభలు ఇరుపార్టీల నాయకుల మధ్య ఘర్షణతోపాటు వాగ్వాదాలతో నెలకొన్నాయి. ఈసందర్భంగా జనగామ జిల్లాలోని జనగామ మండలం వడ్లకొండ గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో బీఆర్ఎస్ -కాంగ్రెస్‌పార్టీ నేతల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. గ్రామసభలో అనర్హులకు ప్రభుత్వ పథకాలు కేటాయిస్తున్నారని ఈవిషయం అడగడంతో దీంతో ఒకరిపై ఒకరు ఒక్కసారిగా చేయిచేసుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా నెలకొంది. దీంతో పోలీసులు ఇరుపార్టీలకు చెందిన వారిని చెదరగొట్టి గొడవ సద్దుమణిగేందుకు యత్నించారు. అదేవిధంగా బచ్చన్నపేట మండలం కట్కూర్, పోచన్నపేట గ్రామసభలో నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయభరోసా జాబితాలో రాకపోవడంతో అధికారులను నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు అర్హులను గుర్తించే ప్రక్రియలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో కులగణనలో నమోదు చేసిన వివరాల ఆధారంగా తయారుచేసిన జాబితాలో చాలావరకు అనర్హుల పేర్లు ఉన్నట్లు బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. పూర్తిస్థాయిలో జాబితాలోని సమాచారం లబ్ధిదారులకు చేరకపోవడంతో నిరుపేదల పేర్లు ఉన్నాయో లేదోనని వారు ఆందోళన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా గ్రామసభల్లో ఇరుపార్టీలకు చెందిన నాయకులు వాగ్వాదాలకు పాల్పడ్డారు. అలాగే రఘునాథపల్లి మండలం మండలంలోని జాఫర్‌గూడెం గ్రామంలో అధికారులు గ్రామసభను నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా గ్రామస్తులు ఒక్కసారిగా గ్రామసభను బహిష్కరిస్తున్నామని ఆందోళన చేయడంతో అక్కడ ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. స్థానికులు తెలిపిన వివరల ప్రకారం గ్రామస్తులు ప్రజాపాలన దరఖాస్తులను సుమారు 280మంది అధికారులకు సమర్పించగా, అందులో 60దరఖాస్తులు మాత్రం అధికారులు తప్పిదంవల్ల తిరస్కరణ గురయ్యానని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవో జిల్లా కలెక్టర్‌కు నివేదించినా సమస్య పరిష్కారం కాలేదని అధికారులపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆందోళన గురైన గ్రామస్తులను అధికారులు సమన్వయపరిచి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో వారు సద్దుమణిగారు. జిల్లావ్యాప్తంగా గ్రామసభల్లో ప్రభుత్వ సంక్షేమపథకాలు అసలైన లబ్ధిదారులకు వస్తాయా అని సందిగ్ధత ప్రజల్లో నెలకొంది.



